నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 30, జనవరి 2026 16 పేజీలు




## యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా భవాని శంకర్ బాధ్యతల స్వీకరణ

2లో..









# భారీగా నామినేషన్ల.. దాఖలు

2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీల పరిధిలో, నల్లగొండ కార్పొరేషన్ పరిధిలో రెండవ రోజు గురువారం భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. ఉదయం నుండి వివిధ పార్టీల నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు క్యూ కట్టారు. పోలీస్ అధికారులు, సిబ్బంది నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ మున్సిపాలిటీ పరిధిలో గురువారం 49 నామినేషన్లు దాఖలు చేశారు. నేరేడుచర్ల మున్సిపాలిటీలో 37 నామినేషన్లు తిరుమలగిరి మున్సిపాలిటీలో 58 నామినేషన్లు సూర్యాపేట మున్సిపాలిటీలో 230 నామినేషన్లు దాఖలు చేశారు. హుజూర్నగర్ మున్సిపాలిటీలో 67 నామినేషన్లు దాఖలు చేశారు.నల్లగొండ కార్పొరేషన్ లో 168 నామినేషన్లు దాఖలు అయ్యాయి. చిట్యాల మున్సిపాలిటీలో 44 నామినేషన్లు నందికొండ మున్సిపాలిటీలో 33 నామినేషన్లు మిర్యాలగూడ మున్సిపాలిటీలో 176 నామినేషన్లు హాలియా మున్సిపాలిటీలో 40 నామినేషన్లు దాఖలు చేశారు.

పోలింగ్ సిబ్బంది నియామకం

ఎన్నికల సిబ్బందికి శిక్షణ పూర్తి

నల్లగొండలో చేపట్టిన మొదటి ర్యాండమైజేషన్

పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునేందుకు ఓడి సౌకర్యం

కొనసాగుతున్న తనిఖీలు

ఐదు గంటల లోపు నామినేషన్ కేంద్రాల లోపలికి వెళ్లిన అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించారు. జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను పరిశీలించి పరిస్థితిని సమీక్షించారు. ఎన్నికల సిబ్బందికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించే బాధ్యత ప్రిసైడింగ్ అధికారులపై ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాల్లో పూర్తి బాధ్యత



అసంపూర్తిగా ఆగిన సమీకృత మార్కెట్ సముదాయాలు

# నిండా నిర్లక్ష్యం

2లో..

ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారిన వైనం

చేసిన పనులకే బిల్లులు రావడం లేదని చేతులెత్తేసిన గుత్తేదారులు

యాదాద్రి జిల్లాలో కొన్ని మున్సిపాలిటీల్లో శిలావపాలకలకే పరిమితమైన ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు

ఏండ్లు గడుస్తున్నా ముందుకు సాగని అభివృద్ధి పనులు

కోట్లు వెచ్చించిన నెరవేరని ప్రభుత్వం లక్ష్యం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**

జిల్లాలో సమీకృత మార్కెట్ సముదాయాల నిర్మాణాలకు సంబంధించి ప్లానింగ్ దశ నుంచే లోపాలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మార్కెట్ అవసరం, రైతుల సంఖ్య, రవాణా సౌకర్యాలు, భూమి లభ్యత వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం లేకుండానే కొన్ని మున్సిపాలిటీల్లో పనులు ప్రారంభించారని సమాచారం.ప్రాజెక్టుల అంచనా వ్యయం నిర్ణయించిన సమయంలోనే నిధులు పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం, దశలవారీగా నిధులు విడుదల చేయకపోవడం వల్ల పనులు మధ్యలోనే నిలిచిపోయినట్లు తెలుస్తోంది. కొన్ని చోట్ల 30 నుంచి 40 శాతం పనులు పూర్తయ్యాకే బిల్లులు నిలిపివేయడంతో గుత్తేదారులు నిర్మాణాలను ఆపివేసినట్లు వర్గాలు చెబుతున్నాయి.



2లో..

# రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులుగా జి. రమేష్

మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులుగాఎస్. వెంకట్ ఆడిత్య

నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి, జనవరి29

నల్గొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సవ్యంగా కొనసాగుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ మున్సిపల్ ఎన్నికల పరిశీలకులకు వివరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులుగా రాష్ట్ర స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ జి. రమేష్ ను నియమించింది. అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా ఆడిట్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఎస్. వెంకట్ ఆడిత్యను మున్సిపల్

## భారీగా నామినేషన్లు దాఖలు

**(మొదటి పేజీ తరువాయి..)**

పిఓ లపై ఉంటుందన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో మెటీరియల్ తీసుకున్నప్పటి నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు పిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో మెటీరియల్ తీసుకున్నప్పటి నుండి పోలింగ్ పూర్తయ్యే వరకు పిఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు ఓపీ సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా రాజకీయపక్షాల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ ఎన్నికలకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఎన్నికల్లో అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల ఖర్చుకు సంబంధించి సూచనలు చేశారు. పోటీలో ఉన్న అభ్యర్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలిపారు. బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించే మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ టీమ్లను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలోని 141 వార్డులలో 372 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణ ఇచ్చారు. ఎన్నికల సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఎన్నికల్లో భాగంగా నల్లగొండ జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించినట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఆరు మున్సిపాలిటీలు నల్లగొండ కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్కు ఒక పిఓ, ఏపీఓ, ఓ పి ఓ చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు. నల్లగొండ జిల్లాలో 162 వార్డులకు 475 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని నియమించారు. 20!! సిబ్బందిని రిజర్వ్ చేశారు. త్వరలో రెండవ దశ రాండమైజేషన్ నిర్వహించి తుది స్థాయిలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. నామినేషన్ల సందడి ప్రారంభం కావడంతో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అవసరమైన పత్రాలు సమకూర్చుకునేందుకు ఉరుకులు పరుగులు పెడుతున్నారు. కుల ధ్రువీకరణ, బ్యాంకు ఖాతా వివరాలు, ఆస్తి, నీటి పన్ను బకాయిలు లేవని నామినేషన్ పత్రాలకు నో డ్యూస్ సర్టిఫికెట్లు జతపరచాల్సి ఉంటుంది. లేకపోతే నామినేషన్ పత్రాలు తిరస్కరిస్తారు. దీంతో నో డ్యూస్ సర్టిఫికెట్ల నిమిత్తం మున్సిపల్ కార్యాలయాల్లో బారులు తీరుతున్నారు. ప్రచారానికి తక్కువ సమయం ఇవ్వడంతో వివిధ పార్టీల అభ్యర్థులు, నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నారు. తనిఖీలు పోలీస్ శాఖ అధికారులు ముమ్మరం చేశారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులుగా జి. రమేష్

**(మొదటి పేజీ తరువాయి..)**

ఎన్నికల వ్యయ పరిశీలకులుగా నియమించింది. ఈ మేరకు సాధారణ పరిశీలకులు రమేష్ ,వ్యయ పరిశీలకులు వెంకటాదిత్యాలు గురువారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వారికి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు చేసిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలకులకు వివరించారు. ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు వివిధ నోడల్ టీం లను నియమించడమే కాకుండా, వారితో సమావేశం నిర్వహించడం జరిగిందని, అదేవిధంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ,ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పకుండా అమలు చేస్తున్నామని, అంతేకాక ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ, పోలింగ్ ,కౌంటింగ్ , పోలింగ్ కేంద్రాలలో వసతుల వంటి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. అనంతరం సాధారణ పరిశీలకులు జి. రమేష్ నల్గొండ మున్సిపాలిటీ తో పాటు, చండూరు, చిట్యాల లో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రాలలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మున్సిపల్ ఎన్నికల పరిశీలకుల నోడల్ ఆఫీసర్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, తదితరులు ఉన్నారు.

## నిండా నిర్లక్ష్యం..

**(మొదటి పేజీ తరువాయి..)**

మరోవైపు, నిర్మాణాలు నిలిచిపోయినప్పటికీ అధికారికంగా పనులు నిలిపివేశామని ఎలాంటి ప్రకటనలు లేకపోవడం గమనార్హం. ఫైళ్లలో మాత్రం పనులు ప్రగతిలో ఉన్నాయి"గా నమోదు కావడం పలు అనుమానాలకు తావిస్తోంది. దీనివల్ల నిధుల వినియోగంపై స్పష్టత లేకుండా పోతోందన్న విమర్శలు వస్తున్నాయి.అసంపూర్తి మార్కెట్ సముదాయాలకు తాత్కాలికంగా అయినా భద్రత, సంరక్షణ చర్యలు చేపట్టకపోవడంతో అవి పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. గడ్డి, చెత్త పేరుకుపోవడం, గోడలు దెబ్బతినడం, ఇనుప సామగ్రి మాయమవడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇది భవిష్యత్తులో పనులు తిరిగి ప్రారంభించినా ఖర్చు మరింత పెరిగే పరిస్థితిని సూచిస్తోంది.కొన్ని మున్సిపాలిటీల్లో మార్కెట్ నిర్మాణాలకు సంబంధించిన టెండర్ గడువులు ముగిసిపోయినా, కొత్త టెండర్లు పిలవని పరిస్థితి నెలకొంది. బాధ్యత ఎవరిది అన్న అంశంపై శాఖల మధ్య స్పష్టత లేకపోవడం కూడా పనులు ముందుకు సాగకపోవడానికి ప్రధాన కారణంగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.రైతు సంఘాలు, వ్యాపార వర్గాలు ఈ అంశంపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు వినతులు ఇచ్చినా, ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక వెలువడలేదని విమర్శిస్తున్నాయి. అభివృద్ధి పేరుతో ప్రారంభించిన ప్రాజెక్టులు ఇలా అర్ధాంతరంగా మిగిలిపోవడం ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జిల్లావ్యాప్తంగా అసంపూర్తి ఆగిపోయిన సమీకృత మార్కెట్ యార్డ్ పనులు పూర్తి చేసే కాలబద్ధ కార్యాచరప్రకటించాలని డిమాండ్లు ఊపందుకుంటున్నాయి. లేనిపక్షంలో, కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ఈ మార్కెట్లు భవిష్యత్తులో అవినీతి, నిర్లక్ష్యానికి శాశ్వత మోన సాక్ష్యాలుగా మిగిలిపోతాయన్న అభిప్రాయం బలపడుతోంది.

**బిల్లులు రావడం లేదంటూ గుత్తేదారుల వెనకడుగు..**

చేసిన పనులకు కూడా బిల్లులు మంజూరు కావడం లేదని గుత్తేదారులు ఆరోపిస్తున్నారు. సంబంధిత శాఖల నుంచి నిధుల విడుదలలో జాప్యం, పరిపాలనా అనుమతుల్లో ఆలస్యం కారణంగా నిర్మాణ పనులను కొనసాగించలేక చేతులెత్తేసినట్లు తెలుస్తోంది. దీంతో పనులు మధ్యలోనే నిలిచిపోయి, ప్రాజెక్టులు అర్ధాంతరంగా మిగిలిపోయాయి.

**ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా...**

అసంపూర్తిగా ఉన్న మార్కెట్ సముదాయాలు ఇప్పుడు ప్రజలకు ఉపయోగపడే వేదికలుగా కాకుండా ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళల్లో అక్రమ మద్యం సేవనం, అనుమానాస్పద కార్యకలాపాలతో ఈ ప్రాంతాలు భయంకర కేంద్రాలుగా మారుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రైతులకు దక్కని ప్రయోజనం...**

ఈ మార్కెట్ల ద్వారా దళారుల నియంత్రణ తగ్గించి రైతులకు నేరుగా మార్కెట్ సదుపాయాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదు. ఇప్పటికీ రైతులు పాత మార్కెట్ వ్యవస్థపైనే ఆధారపడాల్సి వస్తుండగా, కోట్ల రూపాయలతో నిర్మించిన ఈ ప్రాజెక్టులు ప్రయోజనం లేకుండా నిలిచిపోయాయి.

**ఏండ్లు గడుస్తున్నా ముందుకు సాగని పనులు...**

కొన్ని ప్రాజెక్టులు ప్రారంభమై నాలుగు నుంచి ఐదు సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటివరకు పూర్తి కాని పరిస్థితి ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తిస్తోంది. నిధులు ఎక్కడ నిలిచిపోయాయి? బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్నలు ప్రజల్లో వెల్లువెత్తుతున్నాయి. ఇది ఇలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో రెండు కోట్లతో నిర్మించతలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులకు మే 5 ,2022న గత ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. నాలుగేళ్లు గడిచిపోతున్న ఇక్కడ మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి .అలాగే చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో రూ. 8 కోట్ల నిధులతో నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు సైతం అర్ధాంతరంగానే ఆగిపోయాయి .పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులకు మంజూరు అయిన రెండు కోట్ల పనులకు అప్పటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆగస్టు 12 ,2023న శంకుస్థాపన చేశారు. ముచ్చటగా మూడేళ్లు గడిచిపోతున్న నేటికి తట్టెడు మట్టి తవ్విన పాపాన పోలేదు. ఇక్కడి మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులు శంకుస్థాపనకే పరిమితం అయ్యాయి. భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో రూ. 8.70 కోట్లతో నిర్మించిన సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులు పూర్తయినప్పటికీ నేటికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. అదే ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణ పనులకు మార్చి 23 ,2022న శంకుస్థాపన చేసినప్పటికి బిల్లులు రావడంలేదని గుత్తేదారులు చేతులు ఎత్తేయడంతో నిర్మాణ పనులు అర్ధాంతరంగా ఆగిపోయాయి. నిలిచిపోయిన నిర్మాణాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయన్న ఆరోపణలు సైతం బలంగా వినిపిస్తున్నాయి. యాదగిరిగుట్టలో మున్సిపాలిటీ పరిధిలో నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ యార్డ్ నిర్మాణం పనులు సైతం అర్ధాంతరంగానే ఆగిపోయాయి.

**నెరవేరని ప్రభుత్వ లక్ష్యం...**

కోట్లు వెచ్చించినప్పటికీ, సమీకృత మార్కెట్ సముదాయాల ద్వారా సాధించాలనుకున్న లక్ష్యం కాగితాలకే పరిమితమైందన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అసంపూర్తి నిర్మాణాలను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్న డిమాండ్ జిల్లావ్యాప్తంగా ఊపందుకుంటోంది.

## నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

**కలెక్టర్ వి హనుమంతరావు**

**చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త**



మున్సిపల్ సాధారణ 2 ఎన్నికల్లో దాఖలైన ప్రతి నామినేషన్ పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు ఎన్నికల సిబ్బందికి సూచించారు. నామినేషన్ల స్వీకరణలో కార్యక్రమంలో భాగంగా రెండవ రోజైన గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా హెల్ప్ డెస్క్ కంట్రోల్లో పని విధానం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వార్డుల వారిగా ఎన్ని నామినేషన్ వచ్చాయని సంబంధిత రిటర్న్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల నియమావాలి ప్రకారం నామినేషన్ల స్వీకరణ జరుగుతుందా లేదా అని అధికారులను అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు. వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు దాఖలు అయ్యాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.నిబంధనలకు అనుగుణంగా స్వీకరణ ప్రక్రియజరుగుతోందా అని పరిశీలన చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాలలో అందుబాటులో ఉన్న సదుపాయాలు, హెల్ప్ డెస్క్ లను పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణ నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థుల దాఖలు చేసిన నామినేషన్ పత్రాలను, సంబంధిత రిజిష్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. నామినేషన్లు సమర్పించే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పరిశీలించాలని అధికారులకు సూచించారు. అలాగే నామినేషన్ పత్రాలకు జతచేయా ల్సిన ధృవపత్రాలు సరిగా ఉన్నాయా లేదా తనిఖీ చేయాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా జరుగుతుందా అని, నామినేషన్ల స్వీకరణ లో జాగ్రత్తగా వ్యవహరించాలని అలాగే పలు సలహాలు, సూచనలు చేస్తూ అధికారులకు దిశనిర్దేశం చేశారు. టీ.పోల్ యాప్ లో ఎన్నికల రిపోర్టులు అప్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డి, తహసిల్దార్ వీరా బాయ్, మున్సిపల్ కమిషనర్ గుప్తా వెంకట రాంరెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవెన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా భవాని శంకర్ బాధ్యతల స్వీకరణ

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో)గా భవాని శంకర్ గురువారం అధికారికంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ముందుగా అర్చకులు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనం చేశారు.బాధ్యతల స్వీకరణ అనంతరం ఆలయ పరిపాలన, భక్తుల సౌకర్యాలు, అభివృద్ధి పనులపై భవాని శంకర్ అధికారులతో ప్రాథమిక సమీక్ష నిర్వహించినట్లు సమాచారం. ముఖ్యంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు, భక్తుల రద్దీ నిర్వహణ, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, ప్రసాదాల పంపిణీ, ఆన్లైన్ సేవల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, డీఈవో దూర్వల భాస్కర శర్మలు భవాని శంకర్కు స్వామి అమ్మవార్ల చిత్రపటాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. భవాని శంకర్ అనుభవం దేవస్థానం పరిపాలనకు ఉపయోగ పడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కాందూర్ వెంకటా చార్యులు, సురేంద్ర చార్యులు, ఆలయ అధికారులు ఈ. దయాకర్ రెడ్డి, ఏఈఓ రఘు తదితరులు పాల్గొన్నారు.




# మోనం వీడుతారో లేదో రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు వస్తారో ఉత్తమ్ దంపతులు తేల్చుకోవాలి

## ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ



**మునగాల ,జనవరి 29, ప్రభాతవార్త**

:కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి ని ఉత్తమ్ దంపతులేకాపాడుతున్నారని గత 60 రోజులుగా మాదిగ జాతి న్యాయం కోసం పోరాటం చేస్తుంటే వారు మోనంగా ఉంటున్నారని, వారికి దమ్ముంటే కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటన మీద మోనం వీడాలని లేకుంటే రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికలకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఖి పద్మశ్రీ ఖి మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.మునగాల మండల కేంద్రంలో కర్ల రాజేష్ సంతాప సభను ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు మండల అధ్యక్షులు కనకయ్య మాదిగ అధ్యక్షత వహించారు.ఈ సభలో ముఖ్యఅతిథిగా హాజరైన మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి నూటికి నూరుశాతం పోలీసులే కారణం అందుకు తగిన సాక్ష్యాలు మా దగ్గర ఉన్నాయని అన్ని విధాలుగా నిరూపిస్తామని అన్నారు. ఈ వాదనతో గత 60 రోజులుగా పోరాటం చేస్తున్నా కనీసం పోలీసుల నుండి ఏ సమాధానం లేదని అన్నారు. రాజేష్ ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకొని, చట్టవిరుద్ధంగా తీవ్రంగా చిత్రహింసలు పెట్టారని ఆ కారణంగానే ఆరోగ్యం పూర్తిగా క్షీణించి చనిపోయాడని అన్నారు. రాజేష్ మృతికి ప్రధాన కారకులు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప లింగం అని తెలిపారు.అందుకే వాళ్ళను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేస్తున్నామని అన్నారు. అయితే కోదాడ రూరల్ సిఐ ప్రతాప్ లింగంను సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు ప్రధాన కారకుడైన ఎస్ఐ సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని వాపోయారు .సురేష్ రెడ్డి ని కాపాడుతున్నది మంత్రివర్యులు ఉత్తమ్ దంపతులే అని అన్నారు.గత ఎన్నికల్లో 70 మాదిగలు ఉత్తమ్ దంపతులకు ఓట్లు వేసి వారి గెలుపుకు సహకరించారని తెలిపారు.కానీ మాదిగ బిడ్డను పోలీసులు చంపితే , చంపిన పోలిసులను కాపాడుతూ ఉత్తమ్ దంపతులు మాదిగ జాతికి అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి ఉత్తమ్ దంపతులు ఈ లాకప్ డెత్ మీద నోరు విప్పడం లేదని వారికి దమ్ముంటే మోనం అయినా వీడాలని రాజీనామా చేసి అయినా మళ్ళీ ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. ఇది లాకప్ డెత్ కాకుంటే కాదని పోలిసు శాఖ బహిరంగంగా ప్రకటించాలని, ఒకవేళ లాకప్ డెత్ అని భావిస్తూ అందుకు కారకులైన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని అన్నారు. నేటికీ పోలీసు శాఖ నుండి ఏ సమాధానం లేదని ఆయన అన్నారు. రాష్ట్ర డీజీపీ చిత్తశుద్ధి ఉంటే రాజేష్ లాకప్ డెత్ మీద ఖి సిట్ ఖి ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ చేత లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ సంస్థ ద్వారా విచారణ జరిపిన కర్ల రాజేష్ ను పోలీసుల చిత్రహింసల వల్ల చనిపోయాడని నిరూపిస్తామని అన్నారు. ఇప్పటి వరకు దేశంలో జరిగిన ఏ లాకప్ డెత్ కేసులో కూడా పోలీసులకు శిక్షలు పడేలేదని , పోలీసులు తమ శక్తితో అన్ని వ్యవస్థలను ప్రభావితం చేసి సాక్ష్యాలను కనుమరుగు చేస్తారని రంగనాథ్ మిశ్రా కమిషన్ స్పష్టంగా చెప్పిందని అందుకు అనుగుణంగానే కర్ల రాకేష్ లాకప్ డెత్ కేసులో కూడా సాక్ష్యాలు కనుమరుగు చేయడానికి అన్ని ప్రయత్నాలు పోలీసులు చేస్తున్నారని అన్నారు. కర్ల రాజేష్ మృతికి కారకులైన పోలీసుల మీద చర్యలు తీసుకునేంత వరకు పోరాటం ఆగదని అన్నారు.ఫిబ్రవరి 5 న ఛలో సూర్యాపేట పిలుపునిస్తున్నమని , మాదిగ ఇతర సామాజిక వర్గాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎంఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ,ఎమ్మార్పీఎస్ మండలసీనియర్ నాయకులు లి. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన



**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త :**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో గురువారం బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ గోసుల రాజేష్ మాట్లాడుతూ బాల్యవివాహాలను చేయవద్దని, ప్రోత్సహించవద్దని అన్నారు. బాల్యవివాహాల తో జరిగే నష్టాన్ని గుర్తించాలన్నారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రవేశపెట్టిన చట్టాలను పకడ్బందీగా అమలు చేసి బాల్య వివాహాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కటికల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలి



**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త :**

కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన అఖిలపక్ష సమావేశంలో వారు మాట్లాడారు. మండల అధ్యక్షుడు సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్పిఎస్ అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ పాల్గొని మాట్లాడారు. రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. అధికార పార్టీ నాయకులు దోషులకు వత్తాసు పాలకొద్దని అన్నారు. న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పందిటి నవీన్ కుమార్, నాగరాజు, అంజయ్య, శ్రీను, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు బండారు వీరబాబు, మేకల నాగరాజు, భారత రాష్ట్ర సమితి నాయకులు భోనగిరి ఉపేందర్, దున్న సుధాకర్, జలీల్, వల్లెపు శ్రీను, తెలుగుదేశం నాయకులు పల్లపు నాగేశ్వరరావు, వీరన్న, వెంకన్న, థామస్, మందుల రాంబాబు, దున్న వంశీ, కిన్నెర రఘుపతి, నమ్రుత్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

## 49 నామినేషన్లు దాఖలు.....

**కోదాడ, జనవరి 29, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రెండవ రోజైన గురువారం వివిధ రాజకీయ పక్షాలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు 49 నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. బుధవారం దాఖలు అయిన నామినేషన్ తో కలిపి నామినేషన్ల సంఖ్య 50 కి చేరిందన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి జనవరి 29 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామానికి చెందిన గౌటే శ్రీశైలం కు చెందిన రెండు ఆవులు ఒక దూడ ను ఇటీవల పెద్దపులి చంపడంతో గురువారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వపరంగా శ్రీశైలం కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు .పులి ని ఫారెస్ట్ అధికారులు పట్టుకునేంతవరకు రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన చైతన్య మహేందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, నాయకులు దేవరుప్పల ఐలయ్య ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దార్ సూరయ్య నేటి తరానికి స్ఫూర్తిగా నిలవాలి.

**చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 29:**



ఉద్యోగ రీత్యా తహశీల్దార్ సూరయ్య నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచి ఉన్నత పదవులను అధిరోహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సూరయ్య ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అంధించి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమపంగు సూర య్యఅనేక కష్టాలను అధిరోహించి ఎన్నో ఒడిడుకులను ఎదుర్కొన్ని తహసిల్దార్ గా ఎదిగాడని, ఏ ప్రాంతంలో పని చేసినా కూడా నీతి, నిజాయితీ, విలువలే ప్రధానంగా చేసుకొని వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ఉత్తమమైన అధికారిగా ప్రజల్లో పేరు తెచ్చుకున్నారని అన్నారు. చింతాలపాలెం మండలంలో రాజ్యాంగ ఫలాలు , ప్రభుత్వ ఫలాలు అందుకోలేని స్థితిలో ఉన్న పేద వర్గాలకు వాటిని మరింత చేరువ చేసేలా, హక్కులు తెలియని ప్రజలకు అవగాహన కలిగేలా సేవా దృక్పథంతో వృత్తిని నిర్వహించాలని, తద్వారా అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలతో ప్రజల అధికారిగా పేరు తెచ్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ , లీలీశి జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, లీలీశి

## వీధి కుక్కలను చంపడం నేరం

**నడిగూడెం, జనవరి 29, ప్రభాతవార్త :**

స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం కుక్కల, కోతుల సామూహిక హత్య నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి బి. అఖిల మాట్లాడుతూ కుక్కలను చంపడం చట్ట విరుద్ధమన్నారు. ఎనిమల్ బర్త్ కంట్రోల్ నిబంధనల ప్రకారము శిక్షించే అధికారం ఉందన్నారు. వీధి కుక్కలను చంపకుండా వాటి సంఖ్యను తగ్గించేందుకు స్టెరిలైజేషన్ మార్గమని అన్నారు. కుక్కలకు ఆరు నెలలకు ఒకసారి రేబిస్ టీకాలు వేయించాలన్నారు. కోతులను పట్టేవారిని తీసుకొచ్చి కోతులను పట్టించి అడవులలో వదిలిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉపసర్పంచ్ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం

నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి 29

:అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను గురువారంనాడు శ్రీలంక దేశానికి చెందిన మీడియా ప్రతినిధుల బృందం సందర్శించింది. శ్రీలంక దేశానికి చెందిన 30 మంది మీడియా ప్రతినిధుల బృందం హైదరాబాదులోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్నారు. తెలంగాణ దర్శన్ లో భాగంగా గురువారం ఈ బృందం నాగార్జునసాగర్ ని సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా ముందుగా బుద్ధవనం చేరుకున్న వీరు బుద్ధ చరిత వనములోని బుద్ధ పాదాలు వద్ద వందనం సమర్పించిన అనంతరం బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. బుద్ధవనం సందర్శనలో భాగంగా బుద్ధ చరిత వనం, శ్రీలంక దేశపు అవుకన బుద్ధ విగ్రహంఉన్నటువంటి ధ్యానవనం, స్థూప వనం సందర్శించారు. మహాస్తూపంలోని ధ్యాన మందిరంలో వీరిచే బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్



శానన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు ధ్యానం చేయించారు. అనంతరం వీరు నాగార్జునకొండ మ్యూజియం, నాగార్జున కొండపై పునర్నిర్మించిన సింహల విహారాన్ని సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. వేల సంవత్సరాల క్రితమే శ్రీలంకకు భారతదేశానికి ఉన్న అనుబంధం గురించి గొప్పగా చెప్పుకున్నారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు,నాగార్జున కొండ, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీరితోపాటు ప్రోటోకాల్ ఆఫీసర్ దండా శ్రీనివాస్ రెడ్డి,

## అంగన్ వా డి భవనం కొరకు వినతి

త్రిపురారం, జనవరి 29. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ సమగ్రా భివృద్ధి కొరకు అందరి సహకారంతో ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న లోక్యా తండా సర్పంచ్ నేణావత్ జ్యోతి కాంతారావు అదే వరవడిని కొనసాగిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన తమ గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పనతో పాటు త్రాగునీటి, విద్యుత్ సమస్యలు పరిష్కారం కొరకు అధికారులను కలుస్తూ వారికి తమ సమస్యలతో కూడిన వినతులను అందజేస్తున్నారు. ఉన్నత విద్యావంతురాలనైన తాను ప్రజా సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగిన తనపై ఎంతో నమ్మకంతో ప్రజలందరూ నన్ను ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకున్నందుకు వారి రుణం తీర్చుకునేందుకు మారుమూల తమ గిరిజన తండాలో సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు అందరి సహకారంతో ప్రజలను చైతన్యపరుస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో



భాగంగా గురువారం తండాకు చెందిన పెద్దమనిషి, యువకుడు, విద్యావంతుడు దానవత్ శ్రీనివాస్ నాయక్ సహకారంతో గ్రామానికి నూతన శాశ్వత అంగన్ వా డి భవనం మంజూరు చేయాలంటూ రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ ను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.


## కొనసాగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు.

త్రిపురారం,జనవరి 29. ప్రభాతవార్త:.

18 ఏళ్ల లోపు యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల్లో భాగంగా గురువారం మండల స్థాయిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడలు కొనసాగుతున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె క్రీడలను ప్రారంభిస్తూ గ్రామీణ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,చదరంగం అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో పాల్గొనందుకు సుమారు 150 మంది క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. శుక్రవారం కూడా కొనసాగే ఈ క్రీడల్లో నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, పీడీలు మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, కొండల్, ఆందాలు, లలిత, రజిత తదితరులు పాల్గొన్నారు.


## పూరె అంజయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించిన బుసిరెడ్డి

పెద్దవూర జనవరి 29 ప్రభాతవాపెద్దవూర



మండల కేంద్రం వాస్తవ్యులు పూరె అంజయ్య మృతదేహాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, కర్నాటి వినోద్ రెడ్డి, షేక్ ముస్తాఫ, యల్.ఐ.సి ఆదిరెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, ఈదా సైదులు, బుర్రి మొగలయ్య, అమురోజు రామలింగయ్య చారి, పూరె సైదులు, పూరె ఆంజనేయులు, పూరె మహేష్ పెద్దవూర మండల కేంద్రం యూత్ తదితరులు పాల్గొన్నారు..

## గుర్రంపోడులో షార్ట్ సర్క్యూట్ తో అగ్నిప్రమాదం

గుర్రంపోడు, జనవరి 29,ప్రభాతవార్త:

గుర్రంపోడు మండల కేంద్రంలో బుధవారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దేవరకొండ ప్రధాన రహదారిపై ఉన్న వద్దిరెడ్డి వెంకటరెడ్డికి చెందిన వ్యాపార సముదాయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆస్తి నష్టం వాటిల్లింది.బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో దుకాణంలో మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో షాపులో ఉన్న ఫర్నిచర్, ఏసీలు, ఫ్రిజ్లు, ఫ్యాన్లు మరియు ఇంట్లోని సామాగ్రి పూర్తిగా దెబ్బతిన్నాయి. సుమారు మూడు లక్షల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాద వార్త తెలుసుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ నజీర్, పంచాయతీ అధికారి పురుషోత్తం గురువారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకున్నారు. దగ్ధమైన సామాగ్రిని పరిశీలించి, జరిగిన నష్టంపై పంచనామా నిర్వహించారు. ప్రభుత్వ పరంగా బాధితుడికి సహాయం అందేలా చూస్తామని అధికారులు పేర్కొన్నారు.

## గుర్రంపోడు నూతన ఎస్సై వెంకన్న గౌడ్‌కు శాలువాతో ఘన సన్మానం



గుర్రంపోడు, జనవరి 29, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండల కేంద్రానికి నూతన సబ్ ఇన్స్పెక్టర్‌గా (ఎస్సై) బాధ్యతలు చేపట్టిన వెంకన్న గౌడ్ ను గురువారం బిఆర్ఎస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మండల పార్టీ అధ్యక్షులు నాగలవంచ తిరుపతిరావు ఆధ్వర్యంలో నాయకుల బృందం పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకన్న గౌడ్‌ను నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల వెంకట్ రెడ్డి, దోటి గణేష్ యాదవ్, కుందారపు గిరి , చంద్రయ్య పాల్గొన్నారు.




## నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో33నామినేషన్లు

నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 29

నందికొండ మున్సిపాలిటీలో 33నామినేషన్లు వచ్చినట్లు నందికొండ మున్సిపల్ కమిషనర్,.. ఏ అశోక్ రెడ్డి తెలిపారు. మొదటి. బుధవారం. రోజు 6 నామినేషన్ ఏయగా రెండవ రోజు గురువారము 27 నామినేషన్లు దాఖలు అయ్యాయి మొత్తం 33 నామినేషన్లు వచ్చాయి ఇందులో ఇండిపెండెంట్ లు ఇద్దరు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 14, బి ఆర్ ఎస్ పార్టీ12 అభ్యర్థులు బిజెపి అభ్యర్థులు నలుగురు ఆమ్ ఆద్మీ పార్టీ ఒకరు నామినేషన్ దాఖలు చేసినట్టుగా తెలిపారు

## కొనసాగుతున్న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు.

త్రిపురారం,జనవరి 29. ప్రభాతవార్త:.

18 ఏళ్ల లోపు యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడల్లో భాగంగా గురువారం మండల స్థాయిలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడలు కొనసాగుతున్నట్లు ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె క్రీడలను ప్రారంభిస్తూ గ్రామీణ స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,చదరంగం అథ్లెటిక్స్ తదితర విభాగాల్లో పాల్గొనందుకు సుమారు 150 మంది క్రీడల్లో పాల్గొని తమ ప్రతిభను కనబరిచినట్లు తెలిపారు. శుక్రవారం కూడా కొనసాగే ఈ క్రీడల్లో నియోజకవర్గ స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నూనె సత్యనారాయణ, పీడీలు మజ్జిగపు కరుణాకర్ రెడ్డి, కొండల్, ఆందాలు, లలిత, రజిత తదితరులు పాల్గొన్నారు.


## అంగన్ వా డి భవనం కొరకు వినతి

త్రిపురారం, జనవరి 29. ప్రభాతవార్త:.

గ్రామపంచాయతీ సమగ్రా భివృద్ధి కొరకు అందరి సహకారంతో ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్న లోక్యా తండా సర్పంచ్ నేణావత్ జ్యోతి కాంతారావు అదే వరవడిని కొనసాగిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన తమ గ్రామపంచాయతీలో మౌలిక వసతులు కల్పనతో పాటు త్రాగునీటి, విద్యుత్ సమస్యలు పరిష్కారం కొరకు అధికారులను కలుస్తూ వారికి తమ సమస్యలతో కూడిన వినతులను అందజేస్తున్నారు. ఉన్నత విద్యావంతురాలనైన తాను ప్రజా సమస్యలపై పూర్తిగా అవగాహన కలిగిన తనపై ఎంతో నమ్మకంతో ప్రజలందరూ నన్ను ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నుకున్నందుకు వారి రుణం తీర్చుకునేందుకు మారుమూల తమ గిరిజన తండాలో సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు అందరి సహకారంతో ప్రజలను చైతన్యపరుస్తూ పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా గురువారం తండాకు చెందిన పెద్దమనిషి, యువకుడు, విద్యావంతుడు దానవత్ శ్రీనివాస్ నాయక్ సహకారంతో గ్రామానికి నూతన శాశ్వత అంగన్ వా డి భవనం మంజూరు చేయాలంటూ రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి అనితా రామచంద్రన్ ను రాష్ట్ర సచివాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. అందుకు ఆమె సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.


## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

పెద్దవూర జనవరి 29 ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ఉల్లాసం లభిస్తుందని, విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని పిడి రాజకుమార్ అన్నారు. గురువారం పిడి రాజకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూర యందు సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. వివిధ గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన క్రీడాకారులు క్రీడల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి ఉమాదేవి, ఎస్సై ప్రసాద్, మండల విద్యాధికారి రాములు, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ విమల, పెద్దవూర సర్పంచ్ వెంకటయ్య గౌడ్, సంగారం సర్పంచ్, ఫిజికల్ డైరెక్టర్ శివరాం, శోభారాణి, మురళి, లావణ్య పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సేవ నాయక్ "బంగారు తల్లి కానుక..."



**కొండమల్లేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**

గ్రామంలో ఎవరి కుటుంబంలోనైనా ఆడపిల్ల పుట్టినా, వివాహమైనా రూ. 2,016 నగదు అందజేస్తున్నారు గుర్రపుతండ గ్రామపంచాయతీ సర్పంచ్ రామావత్ సేవనాయక్. దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ సూచన మేరకు సర్పంచ్ రామావత్ సేవ నాయక్ అందజేస్తున్న సేవా నాయక్ బంగారు తల్లి కానుక కొనసాగుతుంది. ఇందులో భాగంగా దర్గాతండా గ్రామానికి చెందిన మధు స్వాతి దంపతుల కూతురుకు రూ. 2016 నగదును అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామావత్ కమిలి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

**చిట్యాల రూరల్, జనవరి 29, ప్రభాతవార్త :**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ మేడి శ్రీలత శ్రీనివాస్ అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అశ్రీత స్వచ్ఛంద సంస్థ - జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా గురువారం చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రచార పత్రాలను ఆవిష్కరించి, ప్రచార రథ యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జిల్లాలో నేటికీ కొన్ని ప్రాంతాల్లో బాల్య వివాహాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకునేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరమేష్, ఉప సర్పంచ్ భవాని, సూపర్వైజర్ సునీత, అశ్రీత ఎన్జీవో సోషల్ వర్కర్లు ధనమ్మ, ఝాన్సీ, డీసీపీయూ సిబ్బంది రేవతి, అంగన్వాడీ టీచర్లు ఇందిరా, అరుణ, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాంరెడ్డిపల్లిలో వీధిలైట్ల ఏర్పాటు



**మర్రిగూడ జనవరి 29ప్రభాతవా**

నల్లగొండ జిల్లా, మర్రిగూడ మండలం, రాంరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు పడింది. గ్రామ సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో గురువారం గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు వల్ల రాత్రి సమయంలో ప్రజలకు భద్రత పెరగడంతో పాటు, రహదారులపై ప్రయాణం సులభమవుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కారింగు నర్సింహా, వార్డు సభ్యులు లపంగి మహేందర్, కొత్త లింగస్వామి, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్తో పాటు గ్రామానికి చెందిన నాగిళ్ల ప్రసాద్, వడ్డె లోకేష్, వెంకులు, శివర్ల వెంకటేష్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు 10వేల ఆర్థికసాయం

**నర్మెట, జనవరి 29 ప్రభాతవార్త :**

నర్మెట మండలంలోని ఆగపేట గ్రామంలో అనారోగ్య కారణంగా మరణించిన గౌరబోయిన జంపన్న, బొడ్డు లక్ష్మీ మరణించగా, వారి భౌతిక కాయాలకు ఆగపేట సర్పంచ్ డా. పగిడిపాటి రాజు, ఉపసర్పంచ్ సొక్క అనిల్కుమార్ నివాళులర్పించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మృతుల కుటుంబలకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థికసాయం అందచేశారు. మెడబోయిన ఆంజనేయులు, బోయిని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళికా మహాదేవి క్యాలెండర్ ఆవిష్కరణ



**చింతపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**

చింతపల్లి మండలం అంగడి కుర్మపల్లి గ్రామంలో ఎంతో ప్రసిద్ధి పొందిన ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ కాళికా మహాదేవి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో గురువారం మొదటిసారిగా అమ్మవారి క్యాలెండర్ను, స్టిక్కర్లను అమ్మవారి ఆలయ ప్రాంగణంలో దేవస్థాన కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రసిద్ధి పొందిన ఆదిపరాశక్తి కాళిక మహాదేవి అమ్మవారి క్యాలెండర్ ను ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని, అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షి ంచారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ డాక్టర్ ముంజంపల్లి విద్యాధరచార్యులు, సర్పంచ్ కట్ట మహేష్, బోరిగం బాలకృష్ణ, గ్రామ పెద్దలు దార్ల అమృతాచారి, పెందోట రామస్వామి, దార్ల పెద్ద నరసింహచారి, ముంజపల్లి బ్రహ్మం, పూజారులు తోట శ్రీనివాస్, తోట శంకర్, సంఘసేవకులు వారాల రామచంద్రంయాదవ్, కొంకా మురళి, బజారు మహేష్, దేవస్థాన కమిటీ సభ్యులు దార్ల ప్రభాకర్, కొంగరి వెంకటేష్, దార్ల జంగయ్య చారి, ఆదిమూల మహేష్, నల్ల గిన్నెల మల్లయ్య, పెందో వెంకటేశ్వర్లు, దార్ల మురళి, నారోజు సాయికుమార్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయడానికే పోటీ పరీక్షలు



**కొండమల్లేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**

విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని శ్రీక్రాంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీలలో భాగంగా పర్యావరణ కాలుష్యం, పరిష్కార మార్గాలు అనే అంశంపై చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక శ్రీకాంత్ జూనియర్ కళాశాలలో బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని నర్ర శ్రావణి జిల్లా ప్రథమ స్థానం సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రతిభ చాటిన విద్యార్థినిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ల అశోక్, ఏవో ఎర్రమాద గోవర్ధన్రెడ్డి, లిఖిత చిన్న నాయక్, శేఖర్, నరేంద్రచారి, నాగయ్య, బచ్చయ్య, వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్ను కలిసిన బాబురామ్ నాయక్

**కొండమల్లేపల్లి, జనవరి 29, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ దేశాల భూపాల్ను సమాచార హక్కు సేవా సొసైట వ్యవస్థాపక అధ్యక్షుడు కేతావత్ బాబురావ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్లోని కమిషనర్ కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో కమిషనర్ను శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బాబురామ్ నాయక్ మాట్లాడుతూ సమాచారహక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచడానికి తమ సొసైటీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సామాన్య ప్రజలకు చట్టంపట్ల అవగాహన కల్పించడంలో కమిషన్ అందిస్తున్న సహకారం గొప్పదన్నారు. రాబోయే రోజుల్లో సమాచారహక్కు చట్టాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు సత్వర

# మునుగోడు వార్త

## రెండోరోజు 29 సెట్ల నామినేషన్లు దాఖలు




**చండూరు, జనవరి 29, ప్రభాతవార్త :**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ స్వీకరణలో రెండవ రోజు గురువారం చండూరు మున్సిపాలిటీలో 29 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్లు జిల్లా ఎన్నికల సహాయ అధికారి మల్లేశం తెలిపారు. 1వ వార్డులో బిజెపి 01, కాంగ్రెస్ 02, బిఆర్ఎస్ 02, స్వతంత్ర అభ్యర్థులు 2, 2వ వార్డులో బిజెపి 01, కాంగ్రెస్ 02, స్వతంత్ర 1, ఇతరులు 01 అభ్యర్థి, 3వ వార్డులో బిఆర్ఎస్ 01అభ్యర్థి, 4వ వార్డులో కాంగ్రెస్ 04, బిఎస్పి 01, బిఆర్ఎస్ 01, స్వతంత్ర 01, ఇతరులు 01 అభ్యర్థి, 6వవార్డులో బిజెపి 01, కాంగ్రెస్ 01 అభ్యర్థి, 7వ వార్డులో బిజెపి01, కాంగ్రెస్ 01అభ్యర్థులు, 8వ వార్డులో బిజెపి 01, కాంగ్రెస్ 02, 9వ వార్డులో కాంగ్రెస్ 01 నామినేషన్, 10వ వార్డులో బిజెపి 01, కాంగ్రెస్ 02, స్వతంత్ర 01, మొత్తం 27 మంది అభ్యర్థులు 29 సెట్ల నామినేషన్లు దాఖలుచేశారు. పార్టీలవారీగా బిజెపి 06, కాంగ్రెస్ 15, బిఆర్ఎస్ 04, బిఎస్పి 01, స్వతంత్రులు 05, ఇతరులు 02 సెట్లు ధాకలు చేశారు. కాగా మొదటి రోజు ముగ్గురు అభ్యర్థులు 4 సెట్ల నామినేషన్ వేశారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కోడి సుష్మ వెంకన్న



**చండూరు, జనవరి 29, ప్రభాతవార్త :**

చండూరు మున్సిపాలిటీలో గల సన్షైన్ విద్యాసంస్థల చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులుకోడి వెంకన్న ఆయన సతీమణి రైతుసేవసహకార సంఘం



మాజీ చైర్మన్, మాజీ డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. 15 సంవత్సరాలనుండి దూరంగా ఉన్న కోడి బ్రదర్స్, కోడి కుటుంబ సభ్యులను గురువారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఒకటిగా చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు పున్న సైదులు, లతీఫ్ పాషా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ కుంభం శ్రీనివాస్రెడ్డి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం, మున్సిపల్ కాంగ్రెస్పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కోడి గిరి బాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కాంగ్రెస్పార్టీ జిల్లా నాయకులు దోటి వెంకటేశం యాదవ్, మండల కాంగ్రెస్పార్టీ కోఆర్డినేటర్ గంట సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



కట్టంగూర్, జనవరి 29, ప్రభాతవార్త,

లయన్స్ క్లబ్ ద్వారా గ్రామాల్లో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని చెర్వు అన్నారం గ్రామ సర్పంచ్ చిలుముల సైదులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆర్సీ కొండ సంతోష్ గౌడ్, జోన్ చైర్మన్ బుడిగె శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ ఎర్ర శంబు లింగారెడ్డి తో కలిసి ఆయన గురవారం చెర్వు అన్నారం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో సూర్యాపేట లయన్స్ క్లబ్ కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ సభ్యుడు కక్కిరేణి నవీన్ జ్యోతి కుమారుడు నటరాజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలతో పాటు బీపీ, షుగర్ టెస్టులు నిర్వహించారు. 30 మందికి ఉచితంగా అద్దాలు అందచేశారు. 50 మందిని కంటి ఆపరేషన్ కు రెఫెర్ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు చిక్కు శేఖర్, కోశాధికారి పోగుల రాములు గౌడ్, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి సాగర్, కల్లూరి వెంకటేశ్వర్లు, డిసి దేంకల సత్యనారాయణ, ఉపసర్పంచ్ పొన్న శిరీష, ఐ టెక్నీషియన్ స్వాతి, క్లబ్ సభ్యులు ఆకవరపు బ్రహ్మచారి, బొడ్డుపల్లి వెంకన్న, గోషిక ఉమాపతి, శ్రీపాద నంద కుమార్, మాదగోని రామకృష్ణ, క్యాంపు ఇన్ చార్జ్ నవీన్, స్థానికులు ఎడ్ల చిన్న రాములు, గుండగోని రాములు, గున్నాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా స్వామి కల్యాణ మహోత్సవం

కట్టంగూర్,జనవరి 29, ప్రభాతవార్త



జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి ఆలయంలో ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా భీష్మ ఏకాదశి పర్వదినాన గురువారం శ్రీ లక్ష్మీనారాయణ స్వామి మహాలక్ష్మి అమ్మవారి కళ్యాణ మహోత్సవం వందలాదిమంది భక్తుల నారాయణ నామస్మరణలు, భక్తుల జయ జయ ద్వానాల మధ్య నేత్రపర్వంగా జరిగింది. కల్యాణోత్సవం సందర్భంగా తెల్లవారుజామునుండే పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో తృతీయ వార్షిక నవమ ఏకాదశి మహా యజ్ఞాన్ని వేదమంత్రోచనంల మధ్య నిర్వహించారు. భీష్మ ఏకాదశి, లక్ష్మీనారాయణడి కళ్యాణోత్సవం పర్వదినం కావడంతో యాగక్రతువులు భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించారు. గరుడ ముద్దా కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై గరుడ ముద్దను అందుకునేందుకు పోటీపడ్డారు. అనంతరం అభిజిత్ పుష్కర సుముహూర్తాన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామడుగు శ్రీనివాస్ శర్మ, వేద పండితులు కౌలరోహిత్ శర్మ, రామడుగు అశ్విన్ కార్తీక్ శర్మల ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య వైభవపీతంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. స్థానికులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు కళ్యాణోత్సవాన్ని కి తరలివచ్చి తరించారు. కల్యాణోత్సవ అనంతరం కళ్యాణమూర్తులను దర్శించుకుని భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగో వార్డు సభ్యులు ఏకుల సుజాత సైదులు అన్నదాతగా వ్యవహరించగా స్థానిక సర్పంచ్ ముక్కామల శ్యామల శేఖర్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఒరుగంటి రమేష్, ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి సైదులు, కోశాధికారి కొంపల్లి సైదులు, గౌరవ సలహాదారులు మీలా వేణుమాధవ్, కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, కొల్లూరు శివ, కాపుగంటి నరేష్, పుర ప్రముఖులు ఇల్లందుల రామ్మూర్తి, ఇల్లందుల కృష్ణమూర్తి, పబ్బతి లక్ష్మయ్య, మిట్టపల్లి శివశంకర్, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, మీలా రఘు గుప్త తదితరులు పాల్గొన్నారు.



## విజేతలకు బహుమతులు ప్రధానం



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 29

నార్కెట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఇటీవల నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు స్థానిక నాయకుల చేతుల మీదుగా బుధవారం బహుమతులు అందజేశారు. జింకల ఆనంద్-యశోద కుమారుడు జింకల కార్తిక్ ప్రథమ బహుమతిని నార్కెట్‌పల్లి బీసీ కాలనీ టీంకు, రెండో బహుమతిని పుల్లెంల మహేష్ ఎల్లారెడ్డిగూడం టీంకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి శారీరిక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు పుల్లెంల వెంకట్, పార్టీ యువజన పట్టణ అధ్యక్షులు నడింపల్లి మహేష్ యాదవ్, బొబ్బలి మహేష్ తదితరులు పాల్గొనారు.

## సిఐ నాగరాజుకు ఉత్తమ అధికారి అవార్డు



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 29

విధి నిర్వహణలో తమ బాధ్యతలను పూర్తిగా నెరవేరుస్తూ ఉత్తమ సేవలు అందించి తమ పరిధిలోని గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొల్పడానికి ఎంతగానో కృషి చేసినటువంటి నార్కెట్పల్లి సీఐ నాగరాజుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అధికారి అవార్డును జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ శరత్ చంద్ర పవార్ చేతుల మీదుగా అందుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా చిట్యాల నార్కెట్పల్లి ఇరు మండలాలకు సేవలందించిన ఆయన ఇప్పుడు పూర్తి నార్కెట్పల్లి మండలానికి సిఐగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల స్థాపనకు ఎటువంటి ఆసాంఘిక చర్యలు జరగకుండా ఉండేందుకు పోలీస్ సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ సేవలందించారు. తన సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు తన బాధ్యతను మరింతగా పెంచిందని సీఐ నాగరాజు పేర్కొన్నారు. సిఐ నాగరాజుకు ఉత్తమ అవార్డు లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ డిఎస్పి శివరాం రెడ్డి, ఎస్సై విష్ణుమూర్తి, పోలీస్ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం



నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 29

నార్కెట్‌పల్లి మండలం అమ్మనబోల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన త్రిపుర పెట్రోల్ బంక్ ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా బంక్ యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి మోలిక సదుపాయాల ఏర్పాటు ప్రజలకు ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, గ్రామ సర్పంచ్ కొంపల్లి సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సట్టు సత్తయ్య, పశుపతి, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలుగాబలిశెట్టి స్వప్న



నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 29

నకిరేకల్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైన బలిశెట్టి స్వప్న శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం .. ఈ సందర్భంగా మహిళా నాయకత్వం మరింత బలోపేతం కావాలని, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆమె కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏసు పాదం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి వెంకన్న సకినాల రవి గంధ మల్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## రంగా వెంకమ్మకు మండలి చైర్మన్, ఎమ్మెల్యే నివాళు లు



చిట్యాల, జనవరి 29, ప్రభాతవార్త

పట్టణానికి చెందిన రంగా వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దశదినకర్మ సందర్భంగా వెంకమ్మ చిత్రపటానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, ఆర్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనివాసులు, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, ఏర్పుల పరమేష్, కొత్తూరి రాము తదితరులు ఉన్నారు.

## చిట్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల ఖరారు

చిట్యాల, జనవరి 29, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీలోని 12 వార్డుల గాను పదిమంది కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించారు. 2 వ వార్డు జడల పూలమ్మ మల్లయ్య, 3 వ వార్డు గాలి యాదమ్మ లింగయ్య, 4 వ వార్డు కోనేటి ఏల్లయ్య, 5 వ వార్డు గుండెబోయిన శ్రీలక్ష్మి సైదులు, 6 వ వార్డు జెర్రిపోతుల సత్యనారాయణ, 7 వ వార్డు దేశపాక లత రాజేష్, 8 వ వార్డు కుక్కల మోహన్, 9 వ వార్డు ఏర్పుల పరమేష్, 10 వ వార్డు సిలివేరు శేఖర్, 11 వ వార్డు బొబ్బలి సందీప రాంరెడ్డి లను ప్రకటించిగా 1, 12 వ వార్డు లకు సంబంధించిన అభ్యర్థులను ప్రకటించాల్సి ఉన్నది. ప్రకటించిన వారిలో జడల పూలమ్మ గతంలో 5వ వార్డు కౌన్సిలర్ గా, సిల్వేరు శేఖర్ భార్య మోనిక పదవ వార్డుకు గత పాలక మండలి లో కౌన్సిలర్లుగా ఉన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లకు హెచ్చరిక

**నల్గొండ టౌన్ జనవరి 29, ప్రభాత వార్త:**



నల్లగొండ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లకు గురువారం నల్లగొండ డి.ఎస్.పి కార్యాలయంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరాం రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రౌడీ షీటర్లు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలని కోరారు.బైండోవర్ కేసులు: నేర చరిత్ర కలిగిన ప్రతి ఒక్కరిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి, వారి నుండి మంచి ప్రవర్తన కలిగి ఉంటామని బాండ్ రాయించుకోవడం జరుగుతుంది. బాండ్ నిబంధనలు ఉల్లంఘిస్తే, బాండ్ మొత్తాన్ని జప్తు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు.నిఘా: రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచిందని, వీరు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదు, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయకూడదన్నారు.కఠిన చర్యలు: ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడంతో పాటు, అవసరమైతే జిల్లా బహిష్కరణ వేటు వేయబడుతుందని డి.ఎస్.పి శివరామిరెడ్డి స్పష్టం చేశారు.కుటుంబాల భవిష్యత్తు: మీ పాత పద్ధతులు మార్చుకొని, సత్ప్రవర్తనతో జీవించాలని, లేదంటే మీ కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు రాఘవ రావు, రాజశేఖర్ రెడ్డి ఎస్సైలు సైదులు, సతీష్, గోపాల్ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకొండ మున్సిపాలిటీలో రెండో రోజు 79 నామినేషన్ దాఖలు

**దేవరకొండ (పెద్ద అడిశర్లపల్లి)29 జనవరి ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో రెండో రోజు నామినేషన్ ప్రక్రియ ఉపందుకుంది, దేవరకొండలో మొత్తం 20 వార్డులకు గాను 79 మంది అభ్యర్థులు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు, కాంగ్రెస్ పార్టీ నుంచి 45, బిజెపి పార్టీ నుంచి 18, బిఆర్ఎస్ పార్టీ నుంచి 19, సిపిఎం 2 నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది,

## గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న డాక్టర్ సముద్రాల రాములుకు ఘనంగా సన్మానం

**పెద్ద అడిశర్లపల్లి, 29 జనవరి ప్రభాతవార్త:**



విదేశాలలో ఉంటూ కూడా తన ఊరు అభివృద్ధి కోసం నిరంతరం సహకరిస్తున్నటువంటి గుడిపల్లి వాసి డాక్టర్ సముద్రాల రాములు సతీమణి డాక్టర్ సుశీలమ్మ లకు గురువారం నాడు గుడిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వారి పాలకవర్గంచే ఘనంగా సన్మానించడం జరిగింది. డాక్టర్ రాములు గుడిపల్లి గ్రామంలో గుడిపల్లి స్కూల్లో విద్య అభ్యసించి అంచలంచలుగా ఎదుగుతూ 1976 ఇండియా నుండిఅమెరికాలో స్థిరపడి పుట్టిన ఊరిలో సేవా కార్యక్రమాలు చేసుకుంటూ ఊరి అభివృద్ధికి తోడ్పడుతున్నందున వారు ఇండియాకు విచ్చేసిన విషయం తెలుసుకొని హైదరాబాదులో వారిని కలిసి మర్యాదపూర్వకంగా గ్రామ సర్పంచ్ కోరగా వారు గ్రామానికి విచ్చేసి నందున వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ రాములు, బొద్రాయి ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే వారు స్పందిస్తూ వేపిస్తా అని చెప్పడం జరిగింది. అదేవిధంగా గుడిపల్లి హైస్కూల్లో బాత్రూం లేక విద్యార్థిని విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలపగా 5 లక్షల రూపాయలు వారి సొంతంగా ఏర్పాటు చేస్తా అని చెప్పడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎంపీడీవో అండాలు డిప్యూటీ తహసిల్దార్ విజయ లక్ష్మి ౖ ఎంఈఓ సముద్రాల శ్రీనయ్య డాక్టర్ ప్రియాంక వెటర్నరీ డాక్టర్ మల్లీశ్వరి ప్రాథమిక పాఠశాల బ్ధీ మల్లికార్జున్ అంగన్వాడి టీచర్ అలివేలు జయంతి సింగరాజుపల్లిసర్పంచ్ శ్రీను గుడిపల్లి ఉపసర్పంచ్ అరవపల్లి శ్రీనయ్య, గుడిపల్లిపంచాయతీ కార్యవర్గ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు

## నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో నామినేషన్ల వెల్లువ

**నల్గొండ టౌన్ జనవరి 29, ప్రభాతవార్త:**

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో గురువారం వరకు వివిధ పార్టీల అభ్యర్థులు మొత్తం 48 వార్డులకు 144 మంది అభ్యర్థులను నామినేషన్ వేయగా ఇప్పటివరకు మొత్తం నామినేషన్లు 168 దాఖలు అయ్యాయి.ప్రధాన రాజకీయ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో పోటీ హోరాహోరీగా నెలకొంది... పార్టీ వారీగా నామినేషన్ల వివరాలు:- భారత జాతీయ కాంగ్రెస్ : 67- భారతీయ జనతా పార్టీ: 42- భారత రాష్ట్ర సమితి : 29- ఆప్ : 1-సిపిఐఎం : 1- ఏఐఎంఐఎం : 1.. గుర్తింపు లేని ఇతర పార్టీల నుంచి 6 నామినేషన్లు.. స్వతంత్ర అభ్యర్థులు : 20 మందినామినేషన్ల చివరి తేదీ దగ్గరపడుతున్న కొద్దీ పోటీ మరింత ఉత్కంఠగా మారేటట్లు కన్పిస్తుంది.

## మున్సిపల్ ఎన్నికలలో భాగంగా జిల్లాలో పోలింగ్ సిబ్బంది మొదటి రాండమైజేషన్ ప్రక్రియను సవ్యంగా నిర్వహించాం

**.నల్లగొండ. ప్రభాతవార్త. ప్రతినిధి. జనవరి 29**



గురువారం తన చాంబర్లో మొదటి రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా అధికారులతో నిర్వహించిఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న 6 మున్సిపాలిటీలకు 1 కార్పొరేషన్ కు అవసరమైన పోలింగ్ సిబ్బందిని కంప్యూటర్ ఆధారిత విధానంలో రాండమైజేషన్ ద్వారా ఎంపిక చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్ (పిఓ), ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్ (ఏపిఓ), ఒక ఆఫీసర్ పోలింగ్ ఆఫీసర్ (ఓపిఓ) చొప్పున సిబ్బందిని కేటాయించేలా మొదటి రాండమైజేషన్ చేపట్టారు.జిల్లా మొత్తం 162 వార్డులకు గాను 475 పోలింగ్ స్టేషన్లకు అవసరమైన సిబ్బంది ఎంపిక పూర్తయినట్లు తెలిపారు. 20 శాతం రిజర్వ్ సిబ్బందిని కూడా రాండమైజేషన్‌లో పొందుపరిచినట్లు చెప్పారు.ఈ విధానం పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడం జరిగిందని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు ఆస్కారం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో రెండో దశ రాండమైజేషన్ నిర్వహించి, తుది స్థాయిలో పోలింగ్ సిబ్బందిని పోలింగ్ స్టేషన్లకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమానికి రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ వై .అశోక్ రెడ్డి ,జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, ఈడీఎం దుర్గారావు హాజరయ్యారు.

## 16వ వార్డ్‌లో బీఆర్ ఎస్ అభ్యర్థిగా మిర్యాల శ్రీనివాస్ నామినేషన్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :**



భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల వేడి రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో 16వ వార్డులో రాజకీయ ఆసక్తి నెలకొంది. బీఆర్ ఎస్ పార్టీ వ్యవస్థక సభ్యుడు, విద్యార్థి ఉద్యమ నాయకుడు మిర్యాల శ్రీనివాస్ బీఆర్ఎస్ అభ్యర్థిగా అధికారికంగా నామినేషన్ దాఖలు చేయడం విశేషంగా మారింది.నామినేషన్ కార్యక్రమం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, విద్యార్థి సంఘాల నాయకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మిర్యాల శ్రీనివాస్‌కు మద్దతు తెలిపారు. పార్టీ జెండాలు, నినాదాలతో భువనగిరి పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.విద్యార్థి ఉద్యమాల ద్వారా రాజకీయ రంగంలోకి వచ్చిన మిర్యాల శ్రీనివాస్ గతంలో పలు ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. విద్య, ఉపాధి, నిరుద్యోగ సమస్యలపై గళం విప్పుతూ యువతలో మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. పార్టీ వ్యవస్థక సభ్యుడిగా బీఆర్ఎస్ బలోపేతానికి నిరంతరం పనిచేస్తున్న ఆయనకు పార్టీ అధిష్టానం ఈసారి కౌన్సిలర్ టికెట్ కేటాయించడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ సందర్భంగా మిర్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ,"16వ వార్డు ప్రజల సమస్యలను మున్సిపాలిటీలో బలంగా ప్రస్తావిస్తాను. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు కృషి చేస్తాను. పార్టీపై, నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను" అని అన్నారు.ఇప్పటికే 16వ వార్డులో ప్రధాన పార్టీల మధ్య పోటీ వాతావరణం నెలకొనగా, మిర్యాల శ్రీనివాస్ నామినేషన్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. యువ నాయకుడిగా ఆయన బరిలోకి దిగడం ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తులతో మాట్లాడిన ఈవో భవాని శంకర్

**యాదాద్రి భువనగిరి బ్యూరో**

: ప్రభాతవార్త: యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే గురువారం జె. భవాని శంకర్ బిజీబిజీగా గడిపారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ ౖనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ధ్వజారోహణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం దేవస్థాన అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆలయానికి సంబంధించిన అన్ని విభాగాల పనితీరును సమీక్షి ంచి, శాఖాధిపతులతో ప్రత్యక్షంగా ఇంటరాక్షన్ నిర్వహించారు. విభాగాల వారీగా ఉన్న సమస్యలు, అవసరాలను వివరంగా తెలుసుకున్నారు.శుక్రవారం పాత లక్ష్మీ ౖనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను, అలాగే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు ప్రవచన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఈవో స్వయంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలని సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.దేవస్థానానికి వచ్చే సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి భక్తుడికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించేలా సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని ఈవో భవాని శంకర్ ఆదేశించారు. శ్రీ లక్ష్మీ ౖనరసింహస్వామి వారి వైభవం దేశమంతటా వ్యాప్తి చెందేలా ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దోర్బల భాస్కర్ శర్మ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దయాకర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.అలాగే ఆలయ పరిసరాలను పరిశీలించిన సందర్భంగా భక్తులతో మాట్లాడి వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. ఆర్ఐ శేషగిరిరావు ద్వారా పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.



# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాధికారి ఆకస్మిక తనిఖీ

**గుండాల, జనవరి 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుండాల ను జిల్లా విద్యాధికారి కె. సత్యనారాయణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల పనితీరుపై ప్రత్యక్షంగా అవగాహన పొందడమే లక్ష్యంగా ఈ తనిఖీ నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగదులను పూర్తిగా పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలు తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పోషకాహారం అందేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థుల తరగతి గదిని సందర్శించి, విద్యార్థులను పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి చదివించారు. విద్యార్థుల అభ్యాస స్థాయిని పరిశీలించిన జిల్లా విద్యాధికారి, చదువులో మెరుగుదల కోసం రోజువారీ అభ్యాసం ఎంతో అవసరమని తెలిపారు. ఉదయం లేవగానే లౌడ్ రీడింగ్ అలవాటు చేసుకోవాలని, నిరంతరం పుస్తక పఠనం చేయాలని సూచించారు. అలాగే క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని,



సోషల్ మీడియా ప్రభావానికి లోనుకాకుండా చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని విద్యార్థులకు హితవు పలికారు. తదనంతరం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఆయన, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థి విద్యా ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని, పాఠశాల ఫలితాలు మెరుగుపడేలా సమిష్టిగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారితో పాటు మండల విద్యాధికారి మన్నె అగ్గి రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంధం చంద్రకళ, సీఆర్పీ దేవనబోయిన లింగయ్య పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట మున్సిపల్ ప్రజలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో మిత్రపక్షమైన సీపీఐ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపిస్తే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ద్వారా యాదగిరిగుట్ట పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట పట్టణంలో అభివృద్ధి పనుల కారణంగా దుకాణాలు కోల్పోయిన ప్రతి ఒక్కరికీ మళ్లీ స్థానికంగానే ఉపాధి కల్పించే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా పట్టణం మధ్యలో ఉన్న బ్రిడ్జిని తొలగించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మున్సిపల్ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ పార్టీ దొడ్డిదారిలో దక్కించుకుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత యాదగిరిగుట్టలో గాంధీనగర్ నుంచి



యాదగిరిపల్లి వరకు, పాత గుట్ట రోడ్లను సుమారు రూ.15 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అయితే బీఆర్ఎస్ నాయకులు డబ్బులతో ఓట్లు కొనుగోలు చేస్తామని మాట్లాడటం సరికాదని విమర్శించారు. యాదగిరిగుట్ట ప్రజలు చాలా తెలివైనవారని, ఎవరి మాటలు నమ్మాలో వారికి బాగా తెలుసని అన్నారు. అవసరమైతే మిత్రపక్షమైన సీపీఐ నాయకులను కూడా వెంట తీసుకువెళ్లి యాదగిరిగుట్టలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్నింటినీ పూర్తి చేస్తానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు చేయని పనులను ఇప్పుడు ఎలా చేస్తామని బీఆర్ఎస్ నాయకులు చెబుతున్నారని ప్రశ్నించారు. యాదగిరిగుట్ట ప్రజలు తనను తమ బిడ్డగా ఆశీర్వదించారని, పట్టణ అభివృద్ధి బాధ్యత పూర్తిగా తనదేనని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న కాంగ్రెస్

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు జారీ చేయడాన్ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఏర్పాటు చేసివిలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూఅధికారులు మారుతున్నారు గానీ, ఇప్పటివరకు ఒక్క ఆధారాన్ని కూడా చూపించలేకపోతున్నారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ధైర్యంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని ఆమె విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పేరుతో బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేయడం ప్రజల దృష్టిని మళ్లించడానికేనని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు తెరలేపిందని గొంగిడి సునీత మండిపడ్డారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి, ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక ప్రజలను మభ్యపెడుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర



పాలనను గాలికి వదిలేసి, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని అన్నారు. ముఖ్యమంత్రి విదేశీ పర్యటనల్లో మునిగిపోయి ఉండగా, రాష్ట్రంలో మాత్రం సిట్ విచారణ పేరుతో అక్రమ అరెస్టులు జరుగుతున్నాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేతలకు నోటీసులు ఇవ్వడం పూర్తిగా హాస్యాస్పదంగా మారిందన్నారు. రెండేళ్లుగా దర్యాప్తు పేరుతో కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారు. అధికారులు మారుతున్నారు గానీ ఆధారాలు మాత్రం లేవు" అని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చినా న్యాయపరంగా ఎదుర్కొంటామని గొంగిడి సునీత మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# సీతారాంపురంలో కన్నుల పండగగా సమ్మక్క, సారక్క ల జాతర

**గుండాల జనవరి 29 ప్రభాతవార్త**



:గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో జరిగిన సమ్మక్క, సారక్క జాతర మూడు రోజుల పాటు భక్తి శ్రద్ధలతో కొనసాగింది. జాతరకు ముందు గ్రామంలో శుద్ధి కార్యక్రమాలు నిర్వహించి, సంప్రదాయ ప్రకారం అమ్మవార్ల ప్రతీకలను అలంకరించి వనప్రవేశం ఘట్టాన్ని నిర్వహించారు. ఆదివాసీ



సంప్రదాయాలకు అనుగుణంగా పూజలు చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. జాతర సమయంలో పూజారులు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పసుపు–కుంకుమ అర్చనలు నిర్వహించారు. భక్తులు బోనాలు, కొబ్బరికాయలు, పసుపు, నెయ్యి దీపాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. చిన్నారులు నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకున్నారు. జాతర ప్రాంగణంలో తాత్కాలిక దుకాణాలు, ఆటపాటలు, చిరుతిళ్ల కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ యువకులు స్వచ్ఛందంగా సేవలందిస్తూ ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల క్యూల నిర్వహణలో సహకరించారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఇలాంటి జాతరలు గ్రామ ఐక్యతను పెంపొందిస్తాయని, తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతర ప్రశాంతంగా ముగియడంతో గ్రామంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.




# యాసంగి వారినాట్లు పూర్తి కావస్తున్న రైతులకు అందని భరోసా

**మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త**



యాసంగి వరినాట్లు పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు రైతులకు పెట్టుబడి సాయం అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రైతు భరోసా వారి ఖాతల్లో జమచెయ్యాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం వెండి యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే ఎకరానికి 10 వేలు ఉన్న పెట్టుబడి సాయాన్ని, 15 వేలకు పెంచుతామని రైతులకు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. యాసంగి వారినాట్లు పూర్తి కావస్తున్న రైతు భరోసా అమలుచేయడంలో ప్రజాప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించ్చారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన రైతులు, భరోసా సాయం కోసం కొండంత ఆశతో ఎదిరిచుస్తున్నారని అన్నారు. వర్షాకాలంలో అధిక వర్షాలతో వరి పత్తి పంటలు సరియైన దిగుబడులు రాక రైతులు నష్టపోయారని, పెట్టిన పెట్టుబడులు కూడ రాక అప్పులపాలై, రైతులు ఎదుర్కొంటున్న అర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా పై ఏలాంటి అంక్షలు లేకుండా తక్షణమే రైతుల ఖాతాల్లో నిధులను జమచేసి, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి కొంపల్లి గంగయ్య, చింతకింది సోమరాజు, దడిపల్లి సైదులు, వెండి యాదగిరి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరను జాతీయ పండుగ ప్రకటించాలి

**బీబీనగర్, జనవరి 29 ప్రభాతవార్త:**

మేడారం జాతరను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన జాతర తెలంగాణ రాష్ట్రం లో కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారంలో వెలిసిన సమ్మక్క సారక్కల పండుగను కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ పండుగగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. సమ్మక్క సారలమ్మల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేసేందుకు పాఠ్యపుస్తకాలలో చేర్చాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ ఆ తల్లుల దీవెనలు రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని, ఆ కన్నుల దీవెనలతో రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. కోట్లాదిమంది తరలివంచే మేడారం జాతర ఏర్పాట్లు దగ్గరుండి చూసుకుంటున్న సమ్మక్క సారలమ్మ వారసురాలు రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండ సురేఖలకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు మరమ్మతులు చేయించిన సర్పంచ్ ధనలక్ష్మి

**ఆత్మకూరు ఎం జనవరి 29 ప్రభాత వార్త.**

ఆత్మకూర్ యం మధిర సిలోని బా వి రోడ్డుకు ఇరువైపులా వెళ్తుంటే దట్టంగా మొలచిన కంప చెట్లు గత రెండు సంవత్సరాల నుండి దారిలో వాహనాలకు తగులుతున్న పట్టించుకోకపోవడంతో గురువారం నాడు సర్పంచ్ బీసు ధనలక్ష్మి ్మ చందర్ గౌడ్ చెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీసీ చందర్ గౌడ్ పైల ప్రశాంత్ జిల్లాల మల్లారెడ్డి కే రామ్ రెడ్డి కొల్లు నరసింహారెడ్డి , జక్క యాకుబ్ రెడ్డి, కొల్లు నాగరాజు, కోల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల సమగ్రాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**జనవరి 29. ప్రభాతవార్త:.**

దేశ ఆర్థిక అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే గ్రామాల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ లక్ష    ్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం లావుడి తండ గ్రామంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ నిధులతో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీ నూతన భవనాన్ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సర్పంచ్ లావుడి శ్రీహరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కేటాయించిన నిధులను ప్రణాళిక బద్ధంగా వినియోగించుకొని గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలన్నారు అనంతరం ఆయన గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు



స్కైలాబ్ నాయక్, ఉప సర్పంచ్ ధనావత్ కృష్ణ, ఎంపీడీవో శేషగిరి శర్మ, పి ఆర్ ఏ ఈ వరలక్ష్మి    ్మ, ఎంపీ ఓ మాతంగి రమేష్, పంచాయతి కార్యదర్శి బంటు వాణి, తుంగపాడు సర్పంచ్ వెంకటరెడ్డి, నాయకులు కంచు గట్ల లింగ యాదవ్, సూది రెడ్డి శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులున్నారు.
.

## యువత మండలస్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాలి

**మాడుగులపల్లి, జనవరి 29ప్రభాత వార్త**

క్రీడా కారులలో యువతలో, పాఠశాల విద్యార్థుల లో, శారీరక పెరుగుదల,మానసిక ఉల్లాసం క్రీడా నైపుణ్యం పెంపొందించుటకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2026 క్రీడా పోటీలైన వాలీ బాల్,ఫుట్ బాల్, ఖో ఖో అథ్లెటిక్స్, యోగ విభాగం లో శుక్రవారం 30 న, మండల కేంద్రం లోని సేవంత్ డే ఉన్నత పాఠశాలలోనిర్వహించనున్నందున యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని.ఈ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఎంపికైన వారు తిరిగి నియోజకవర్గం స్థాయిలో ఆడానున్నట్లు క్రీడా స్థలాన్ని



పరిశీలించిన అనంతరం క్రీడల కమిటీ చైర్మన్ ఎంపిడిఓ వంశీదర్ తెలిపారు. పూర్తి వివరాలకు 99121 49213 పాములపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కస్తూరి రవీందర్ ను సంప్రదించలన్నారు.

## కేసీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడం తెలంగాణాను అవమాన పరచడమే

**మాజీ ఎంపీ లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**

తెలంగాణ ఉద్యమ రథసారధి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం తెలంగాణాను అవమానపరచడమేనని మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావులు అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డితో కలిసి మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణాకు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు సిట్ విచారణ పేరుతో ఫోన్ ట్యాపింగ్ విషయంపై నోటీసులు జారీ చేసి మున్సిపల్ ఎన్నికల వేళ ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ నోటీసులు అని ఆరోపించారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అటకెక్కాయని,



420 హామీలు అమలుకు నోచుకోలేదని, వీటిలో బాలికలకు స్కూటీలు, కల్యాణలక్ష్మీ    ్మ తులంబంగారం, వృద్ధాప్య పింఛన్ల పెంపు ఊసే లేదన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు.అనంతరం 32మంది అభ్యర్థులతో మున్సిపల్ ఎన్నికల జాబితాను విడుదల చేశారు. ఈ సమావేశంలో నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి అన్నభీమోజు నాగార్జునచారి, యడవెల్లి శ్రీనివాస్ రెడ్డి(, రాంబో), వీరకోటిరెడ్డి, పాలుట్ల బాబయ్య, నల్లమోతు సిద్ధార్థ, బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన.. సబ్ కలెక్టర్ నారాయణ అమిత్



**నిడమనూరు ప్రభాతవా జనవరి29**

మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ గురువారం పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయం ఆఫీసు రికార్డు గదులు, స్థలాన్ని పరిశీలించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్యాలయము పరిశుభ్రత, సిబ్బంది అందరూ సమయపాలన, కచ్చితంగా పాటించాలని అందరూవారికి కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని, రైతులకు ఎ లాంటి ఇబ్బంది జరగకుండా చూసుకోవాలని రెవిన్యూ సిబ్బంది రైతులను ఇబ్బంది జరిగితే క్రమశిక్షణ చర్యలు తప్పవని సబ్ కలెక్టర్ హెచ్చరించారు.వారి వెంటమండలతహసీల్దార్ జంగాల కృష్ణయ్య, డీటీ హరి చంద్రప్రసాద్ మల్లికార్జున్, ఆర్. ఐ లు ఈశ్వర్, ఆఫీజ్, కంప్యూటర్ ఆపరేటర్ శశి, సీనియర్ అసిస్టెంట్ రాజిరెడ్డి సర్వేయర్ విజయ్ కుమార్ , జి పి ఓ లు సైదులు, నజీర్, ప్రసాద్, అనిల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల సామూహిక హత్య చట్టవిరుద్ధం



**మోతె జనవరి 29 ప్రభాతవార్త.**

.మోతె మండలం సిరికొండ గ్రామంలో కుక్కల సామూహిక హత్య నివారణపై పశువైద్యాధికారి డా. కె. శ్రావణి ఆధ్వర్యంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కలను చంపడం చట్టవిరుద్ధమని, ఐ పి సి 428/429 ప్రకారం ఇది శిక్షార్హ నేరమని గ్రామస్తులకు వివరించారు.వీధి కుక్కల జనాభా నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏబీసీ ప్రోగ్రామ్ గురించి అవగాహన కల్పించారు. కుక్కలను చంపడం రేబీస్ నివారణకు పరిష్కారం కాదని, టీకాలు వేయడం మరియు బాధ్యతాయుత సంరక్షణే సరైన మార్గమని తెలిపారు. గ్రామంలో కుక్కలపై హింస జరగకుండా చూడాలని, సమస్యాత్మక కుక్కల విషయంలో వెటర్నరీ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిరికొండ సర్పంచ్ బోర్ర వెంకటేష్, ఉప సర్పంచ్ రావుల రాజు, వార్డు సభ్యులు, గ్రామ పంచాయితీ సెక్రెటరీ సిహెచ్. భూలక్ష్మి    ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.




## బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి



**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్లుగా బీజేపీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు, రేపాల పురుషోత్తం రెడ్డి లు అన్నారు. గురువారం 26వ వార్డు నుంచి బీజేపీ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పెద్దబోయిన వెంకటేశ్వర్లు యాదవ్ నామినేషన్ దాఖలు సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రధాని మోదీ పాలనలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని, రాబోయే రోజుల్లో బీజేపీ బలోపేతానికి వార్డు స్థాయిలో అభ్యర్థులను గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దైద నిరంజన్ రెడ్డి, ఎడ్ల రమేష్, చిలుకూరు శ్యాం, సోమలింగం యాదవ్, స్వరాజ్యం, బాలకృష్ణ, కరుణాకర్, రామకృష్ణ, రాము, రాణి తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు రుణమాఫీ అమలు చేయాలి

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**



కౌలు రైతులకు రుణ మాఫీ అమలు చేయాలని ఏ ఐ కే ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లిలో జరిగిన నల్లగొండ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 20 లక్షల మంది కౌలు రైతులకి రుణమాఫీ అమలు కావడం లేదని, బ్యాంకులు రుణాలు ఇవ్వక పోవడం బాధాకరం అన్నారు. నూతన విత్తన చట్టం వ్యాపారులకు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నదని, అదేవిదంగా ఆన్లైన్ యూరియా బుకింగ్ రద్దు చేయాలన్నారు. వర్షాలకు పంట దెబ్బ తిన్న రైతులకు పరిహారం ఇవ్వడంతో పాటు సన్నవడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రాములునాయక్, గుడుగుంట్ల మారయ్య హాతిరాంనాయక్ నాగేష్, వెంకన్న, బాబు, రవి, లక్ష ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బిఆర్ఎస్ నాయకుల చేరికలు

మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త పట్టణం లోని 6వ వార్డు కి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాదిరాల వెంకటరంగయ్య, దొండ సైదులు, శివకోటి సుజాత, మల్లికార్జునచారిలు గురువారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆడావత్ అశోక్ నాయక్ ల సమక్షంలో చేపట్టిన కార్యక్రమంలో వారితో పాటు మరో పది కుటుంబాలు కాంగ్రెస్ లో చేరగా ఎమ్మెల్యే బీ ఎల్ఆర్ సతీమణి మాధవి వారికి కాంగ్రెస్ జెండాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ రాష్ట్ర నాయకులు హైమద్ ఖాన్ తోపాటు పాతరపోయిన వెంకటయ్య, నాగు నాయక్, రాచూరి బిక్షం తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య భద్రతకు కుక్కలను చంపడం పరిష్కారం కాదు

### బాధ్యతాయుత సంరక్షణే మార్గం

### సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ

నేరేడుచర్ల జనవరి 29 ప్రభాతవార్త



రేబీస్ వ్యాధి నివారణకు ఆరోగ్య భద్రతకు కుక్కలను చంపడం పరిష్కారం కాదని బాధ్యతాయుత సంరక్షణ మార్గమని నేరేడుచర్ల పశువైద్యశాల సహాయ సంచాలకులు కందుల సత్యనారాయణ సూచించారుఆయన గురువారం స్థానిక పశువైద్యశాలలోకుక్కల సామూహిక హత్య నివారణపై నిర్వహించిన అవగాహన సమావేశంలో గ్రామపంచాయతీ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారుకుక్కలను చంపడం చట్టవిరుద్ధమనిప్రజలకు స్పష్టంగా తెలియజేయాలనివీధి కుక్కల జనాభా నియంత్రణకు ప్రభుత్వం అమలు చేస్తున్న ఏ బి సి కార్యక్రమాన్ని వివరించాలన్నారు ,స్థానిక పశువైద్యాధికారిఎన్జీవో సహకారంతో శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు టీకాలు వేయడం బాధ్యతాయుత సంరక్షణే సరైన మార్గం అని తెలియజేయాలని అన్నారు,జంతువులపై హింస అనైతికం, అమానుషం అని ప్రజలకు చెప్పాలని సూచించారుపిల్లలు, యువతలో జంతు ప్రేమను పెంపొందించాలన అన్నారుకుక్కలపై హింస జరిగితే గ్రామపంచాయతీ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వెటర్నరీ శాఖ నంబర్లు ఇవ్వాలని కోరారు,గ్రామ సభలో ఈ అంశాన్ని చర్చించి.పోస్టర్లు, ఫ్లెక్సీలు, మైక్ ప్రకటనల ద్వారా అవగాహన కల్పించాలనిగ్రామంలో కుక్కలపై హింస జరగకుండా పర్యవేక్షణ చేయాలనిసమస్యాత్మక కుక్కల విషయంలో వెటర్నరీ అధికారులను సంప్రదించాలని కోరారు

## వైభవంగా శ్రీసాయినాధుని పల్లకీసేవలు

మేళ్ళచెరువు జనవరి 29 ప్రభాతవార్త:



స్థానిక శ్రీషిర్డిసాయిబాబా ఆలయంలో గురువారం భీష్మఏకాదశి సందర్భముగా పల్లకీ సేవలు, హారతులు, సహస్రనామార్చనలు, అభిషేకములు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు, శ్రీ దత్తాత్రేయస్వామి వారికి, శ్రీ గణపతిస్వామివారికి అష్టోత్తరశతనామార్చనలు, విశేషపూజలు, అర్చనలు వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా సి.యం.కప్ క్రీడలు

మేళ్ళచెరువు జనవరి 29 ప్రభాతవార్త:

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం సి.యం.కఫ్ క్రీడలను ఉత్సాహ భరితంగా ప్రారంభించారు. అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొని ఘనంగా వివిధరకాల క్రీడలను నిరహించారు. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ బచ్చు పద్మావతిశ్రీనివాసరెడ్డి తహశీల్దార్ నూకల రాజేంధర్ రెడ్డి, యం.పి.డి.ఓ. ఖాజాఅజ్గర్ అలీ, మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు కొండా ఉపేంద్రరావు, గంధం రంగారావు, దొంగరి నాగేశ్వరరావు, లక్షీ మ్రరాజ్యం, ఉపాద్యాయులు పొనగండ్ల నారపరెడ్డి, సత్యానారాయణ ప్రసాద్, శ్రీమన్నారాయణ, సునీత, ఝాన్సీ, శైలజ, రమాదేవి, శ్రీవాణి, పద్మ, నరసింహారావు, మోహన్ లాల్, రశీద్, రాజశేఖర్, శ్రీనివాసరావు, రమేశ్తో పాటు క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

హుజూర్ నగర్ టౌన్, జనవరి 29, ప్రభాత వార్త :




ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, మున్సిపల్ ఓటర్లు సహకరించాలని కోదాడ డి.ఎస్.పి రమణా రెడ్డి అన్నారు. గురువారం హుజూర్నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ నామినేషన్ల కేంద్రంను ఆయన పరిశీ లించి మాట్లాడుతూ కోదాడ డివిజన్ పరిధిలో మూడు చోట్ల కోదాడ హుజూర్ నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీలలో ఫిబ్రవ రి 11 న ఎన్నికలు జరుగుతాయని ఈ విషయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పా ట్లు చేసినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థి పోలీసు వారి యొక్క సూచనలను పాటించాలని ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలని కోరారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తమ వెంట కేవలం ఇద్దరిని మాత్రమే నామినేషన్ కేంద్రానికి తీసుకురావాలని కోరారు. నామినేషన్ వేసేందుకు వచ్చే అభ్యర్థులకు నామినేషన్ కేంద్రం లోపలికి 5 గంటల లోపే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు. నామినేషన్ వేసేందుకు శుక్రవా రం సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉందని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమి షనర్ బి శ్రీనివాస్, సిఐ జి చర మందరాజు, ఎస్ఐ లు బండి మోహన్ బాబు, కోటేష్,ఏ ఎస్ఐ బలరామిరెడ్డి, మున్సిపల్ పోలీ స్ సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు

## కందిబండలో ఉత్సాహభరితంగా ఎద్దుల పందెములు

మేళ్ళచెరువు జనవరి 29 ప్రభాతవార్త:



మండలములోని కందిబండ గ్రామములో వేంచేసియున్న శ్రీభూనీళసమేత శ్రీ చెన్నకేశవ స్వామి వారి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల కార్యక్రమాలలో భాగంగా గురువారం జతపండ్ల విభాగము 4పండ్ల విభాగము ఎద్దుల పందెములు ఉత్సాహభరితంగా కొనసాగాయి. ఆలయములో బ్రహ్మోత్సవ పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తముగా ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ గాయం త్రివేణి గోపిరెడ్డి, యస్.ఐ. పరమేశ్, ఆలయ చైర్మన్ బూదాటి వెంకటరెడ్డి, రామనర్సమ్మ, వేదపండితులు, బొర్రా వాసుదేవాచార్యులు, గోపాలాచార్యులు తిరునగరు శ్రీనివాసాచార్యులు, లక్షి మ్రనర్సింహాచార్యులు, కేశవా చార్యులు, పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, తంగెళ్ళపల్లి నాగలక్షి మ్రవెంకటాచారి, దేశబోయిన లక్షీ మ్రనారాయణ, ముళ్ళగిరి గోపి, పత్తిపాటి చినసైదిరెడ్డి, పొనగండ్ల వెంకటనర్సి రెడ్డి, పేరం కాశిరెడ్డి, మహేశ్వరరెడ్డి, నాగేంధ్రరెడ్డి, శ్రీనివాస్, నాగమణి, రాములు, రమణమ్మ, వినోదొడ్డి, కొండారెడ్డి, క్రిష్ణారెడ్డి, హనుమంతరావు, అభిరామ్ తో పాటు భారీసంఖ్యలో వివిద గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిడి ఎస్ పి శ్రీనివాసరెడ్డి

నేరేడుచర్ల జనవరి 29 ప్రభాతవార్త

నేరేడుచర్ల లోని రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాలులో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని గురువారం కోదాడ డీఎస్పి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. నామినేషన్ల ప్రక్రియ సక్రమంగా జరిగేలా జాగ్రత్తలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, ఎస్ఐ రవీందర్ లకు సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రం వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షి ంచారు




## నేరేడుచర్ల మున్సిపాలిటీలో 37 నామినేషన్లు

నేరేడుచర్ల జనవరి 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మున్సిపాలిటీలో రెండవ రోజు గురువారం 37 నామినేషన్లు దాఖలైనట్లు మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు తెలిపారు. పట్టణంలో 15 వార్డులకుగాను తొలి రోజున ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కాగా రెండవ రోజు 37 నామినేషన్లు దాఖలయ్యాయి. ఒకటవ వార్డులో2. రెండో వార్డులో 3, మూడవ వార్డులో నాలుగు 4, నాలుగవ వార్డులో 4, ఐదవ వార్డులో 1, ఆరవ వార్డులో 2, ఏడవ వార్డులో రెండు 2, 8వ వార్డులో 2, 9వ వార్డులో 1, పదవ వార్డులో 2, 11వ వార్డులో 3, 12వ వార్డులో 2, 13వ వార్డులో 2, 14వ వార్డులో 3, 15వ వార్డులో 4 నామినేషన్లు దాఖలయ్యాయి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చిన్న వెంకటరెడ్డి 15వ వార్డు జనరల్ స్థానానికి, మూడవ వార్డుకు మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్6 వార్డుకు రెడ్డి బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, 14వ వార్డు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వల్లంశట్ల రమేష్ బాబు సతీమణి వల్లంశెట్ల జ్యోతి నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుండి 15 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి 11 మంది , బిజెపి నుండి 5 గురు, టిడిపి పార్టీ నుండి ఒక్కటి, జనసేన పార్టీ నుండి ఒక్క నామినేషన్ నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు తమ మద్దతుదారులతో ఊరేగింపుగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేశారు.

## క్యాట్ లెవెల్-2 పరీక్షలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

హుజూర్ నగర్ టౌన్, జనవరి 29, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవెల్-2 పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబర్చి ఘన విజయం సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు గురువారం తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 46 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై ప్రతిభ చాటి పాఠశాలకు పేరు తీసు కువచ్చారని అన్నారు. మ్యాట్ (మ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభాగంలో పాఠశాలకు చెందిన శ్రీవల్లి, చరి త, జగదీష్, గీర్వాణి నలుగురు విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభ కనబర్చి రూ.1000 నగదు బహుమతి తో పాటు గోల్డ్ మెడ ల్, మెరిట్ సర్టిఫికెట్ పొందారని తెలిపారు. అదేవిధం గా చాట్ (కెమిస్ట్రీ ఆప్టిట్యూడ్ టెస్ట్) విభా గంలో నామ జోష్, శ్రీనిధి, సౌ మ్యశ్రీ, ధీరజ్ సాయి, శాన్విక, చేతన్ శ్రీవత్సవ అనే ఆరుగురు విద్యార్థులు రూ 1000 నగదు బహుమతి తో పాటు గోల్డ్ మెడల్, మెరిట్ సర్టిఫికెట్ సాధించారని వెల్ల డించారు. అలాగే మరో 36 మంది విద్యార్థులు మెడల్స్, మెరిట్ సర్టిఫికెట్లు పొందారని చెప్పారు.ఈ సందర్భం గా పోటీ పరీక్షల్లో విజయం సాధించిన విద్యార్థుల ను డీన్ ప్రేమ్ సాగర్, ఉపాధ్యాయులు ప్రియాంక, శ్రీని వాసరెడ్డి, రామకృష్ణారెడ్డి, గుర వయ్య, హనుమ, మాలకొండ య్య, బత్తిని శ్రీనివాస్, గోవర్ధన్ అభినందించారు. కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించ డానికి విద్యార్థుల కృషితో పాటు ఉపాధ్యాయుల సమిష్టి ప్రయ త్నమే కారణమని ప్రిన్సిపల్ పోసాని వెంకటరమణారావు పేర్కొన్నారు.

# మండలంలో పులి సంచారం, భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు

**తుర్కపల్లి ,జనవరి 29 ప్రభాతవార్త**





తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ ఫారెస్ట్ లో కనిపించిన పులి గురువారం ఉదయం తిరుమలాపురం గ్రామం మీదుగా కొండాపూర్ వరకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం ఫారెస్ట్ అధికారులు పరిశీలించి పెద్దపులి అడుగులను నిర్ధారించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రమేష్ నాయక్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా దత్తాయి పల్లి గ్రామ శివారులోని ఫారెస్ట్ లో పులి పట్టుకోవడానికి టైగర్ మానిటరింగ్ టీం తో అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు .గురువారం ఉదయం పులి, తిరుమలపురం గ్రామ శివారు ప్రాంతం నుండి కొండాపూర్ గ్రామం శివారు ప్రాంతం వరకు వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపిన సమాచారం ప్రకారం సంఘటన స్థలానికి వెళ్లి పెద్దపులి అడుగులను గుర్తించి నిర్ధారించినట్లు తెలిపారు. తిరిగి దత్తాయ పల్లికి వస్తుందో లేదో, లేకుంటే సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం పీర్లపల్లి గ్రామ శివారులోని అతిపెద్ద ఫారెస్ట్ లోకి వెళ్తుందో అనే అనుమానంగా ఉందని తెలిపారు. ఆవులు మృతి చెందిన స్థలంలో ఆవుల కళేబరాలు ఉండడంతో పులి అక్కడికి వచ్చే అవకాశం ఉందని, వేచి చూస్తున్నట్లు తెలిపారు. తుర్కపల్లి మండలంలోని తిరుమలపురం, కొండాపురం, వీరారెడ్డిపల్లి, శ్రీనివాసపురం, వాసాలమర్రి గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి 7 దాటిన తరువాత బయటకు రావద్దని, వ్యవసాయ బావుల వద్ద ఉన్న పశువులను, మేకలను ఇంటి వద్దకు తీసుకొని వచ్చి కట్టేసుకోవాలని అన్నారు .ఎట్టి పరిస్థితుల్లో రాత్రి సమయంలో ఒంటరిగా అడవిలోకి, ఊరి బయటకు రావద్దని, గుంపులుగా రావాలని, టైగర్ మానిటరింగ్ టీం అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ శాలిని, బీట్ ఆఫీసర్లు మల్లేశం, శ్రీనివాస్, టైగర్ మానిటరింగ్ టీం సభ్యులు, పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**తుర్కపల్లి ,జనవరి 29 ప్రభాతవార్త**



గ్రామాల అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల పెద్ద తండా, ధర్మారం గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం చిన్న లక్ష్మాపురం గ్రామంలో 5 లక్షల వ్యయంతో అంగన్వాడి కేంద్ర నూతన భవనానికి, 25.50 లక్షలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులకు , 5 లక్షల వ్యయంతో ఎస్టీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం రాష్ట్రంలోనే ఆలేరు అగ్రస్థానంలో ఉందని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు అంగన్వాడీ కేంద్రాలు లేవని అందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలను సిసి రోడ్లను అండర్ డ్రైనేజీ పనుల నిర్మాణానికి నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, సర్పంచులు కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి, ధనావత్ రజిని, ధనావత్ విజయ, రాజారాం నాయక్, జేరుపోతుల కరుణాకర్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,ఎంపీఓ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు తుమ్మల మమత తిరుపతిరెడ్డి ,మాజీ ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాసు, ఓబిసి జిల్లా కో ఆర్డినేటర్డ్ దేవరుప్పల ఐలయ్య ,మండల ఉపాధ్యక్షుడు పనిగట్ల సుదర్శన్ గౌడ్, నాయకులు గడ్డమీది నిఖిల్ గౌడ్, ఎరుకల వెంకటేష్ గౌడ్ ,రామగొని శ్రీరామ్మూర్తి గౌడ్ ,బాలు యాదవ్ ఉపసర్పంచ్ పార్వతీ చిన్న నాయక్, వార్డు సభ్యులు సునీత నవీన్ రెడ్డి, నరేష్ నాయక్, సరిత రమేష్, ఓర్సు రాములు ,నాయకులు మోత్కుపల్లి రవి, నరేష్ నాయక్, జయేందర్, రాజశేఖర్ రెడ్డి ,నరికే సత్యారావు, పులిగిల్ల విష్ణు ,ప్రభాకర్ పాల్గొన్నారు

# రెండో రోజు నామినేషన్లు - 24

**ఆలేరు, జనవరి 29,ప్రభాతవార్త:**



ఆలేరు మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో గురువారం రెండో రోజు నామినేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు మొత్తం 24 నామినేషన్లు దాఖలు చేశారు. వార్డు వారీగా నామినేషన్లు: 2వ వార్డు: మొతే కనకమ్మ, బీఆర్ఎస్, మోతే వెంకటమ్మ ఇండిపెండెంట్, పర్రే లక్ష్మి ఇండిపెండెంట్, 3వ వార్డు, శాంతిరెడ్డి చిలుకూరి బీజేపీ, బేతి రాములు బీఆర్ఎస్, 4వ వార్డు, బీజని కళ్యాణి బీఆర్ఎస్, గుత్తా శమంతా రెడ్డి కాంగ్రెస్, 5వ వార్డు, చింతకింది మురళి కాంగ్రెస్, పాము మార్కండేయ ఇండిపెండెంట్, మొరిగాడి మాధవి బీఆర్ఎస్, 6వ వార్డు, రాయపురం భాస్కర్ బీఆర్ఎస్, 7వ వార్డు, బింగి లత బీఆర్ఎస్, సముద్రాల కల్పన బీజేపీ, 8వ వార్డు పాశికంటి శ్రీనివాస్ బీఆర్ఎస్, బోట్ల సంపత్ బీజేపీ, 9వ వార్డు, పస్తం ఆంజనేయులు కాంగ్రెస్, సుక్కరాజు బీజేపీ, 10వ వార్డు, నామినేషన్లు రాలేదు,11వ వార్డు, పంతం కృష్ణ బీఆర్ఎస్, బందెల సుభాష్ బీజేపీ, ఎలుగల శ్రీనివాస్ బీఎస్పీ, 12వ వార్డు, జట్ట నీరజ కాంగ్రెస్, మొర్తాల సునీత బీఆర్ఎస్, పార్టీల వారీగా నామినేషన్ల సంఖ్య: కాంగ్రెస్ - 5, బీఆర్ఎస్ - 10, బీజేపీ - 4, బీఎస్పీ - 1, ఇండిపెండెంట్ - 3 ఈ నామినేషన్ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు వి. ఆంజనేయులు, సత్య ఆంజనేయ ప్రసాద్, హేమంత్ కుమార్, అనురాధ, దూడల వెంకటేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్ పాల్గొన్నారు.

# జంతు సంక్షేమ పక్షోత్సవాలు

**రాజాపేట, జనవరి 29 ప్రభాతవా**

ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాలలో జంతు సంక్షేమ పక్షోత్స వాల కార్యక్రమం గురువారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమం లో మొదట విద్యార్థులు, ఉపాధ్యాయులతో జంతు సంక్షేమ పక్షోత్స వాల ప్రతిజ్ఞ చేయించారు మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం చంద్రారెడ్డి మాట్లాడుతూ జంతు హింసకు పాల్పడకుండా కరుణతో ఉంటూ వాటిని సంరక్షించాల్సి న అవస రము ఉందన్నారు. వన్యప్రాణులు కనిపిస్తే వాటిని సురక్షిత అటవీ ప్రాంతానికి తరలిస్తారని, పక్షులకు ఆవాసాలైన చెట్లను నరికి వేయొద్దని వేప, రావి, మర్రి ఇతర మొక్కలను నాటాలని చెప్పారు. పెంపుడు జంతువులను హింసకు గురి చేయవద్దని సూచించారు. ప్లాస్టిక్ ని నిషేధించి జంతువులు అవి తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నివారణ టీకాలు తప్పకుండా వేయాలని సూచించారు. నాటు కుక్కలకు సంతాన ఉత్పత్తి జరగకుండా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించాలని, దీని వలన నాటు కుక్కల బెడద ను దాని సంతానాన్ని అరికట్టవచ్చునన్నారు. పౌర సమాజం, విద్యార్థులు జంతువుల పట్ల ఎల్లప్పుడు దయతో ఉండాలని, జంతువుల పట్ల క్రూరత్వం చూపకుండా వాటికి ఆహారము,నీరు, రోగ్య సంరక్షణ అందించాలన్నారు. కుక్కల బెడద నుండి విద్యార్థులు ప్రజలు వాటిని ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొట్టకుండా, గాయపరచకుండా ఉండాలన్నారు. కుక్కకాటు కరిచిన చోట జాగ్రత్తగా నీటి తో 15 నుండి 20 నిముషాలు శుభ్రంగా కడిగి యాంటీబయాటిక్ ఆయింట్మెంట్ గాని,లోషన్గాని,అయోడిన్ గాని లేపనం చేయాలి, గాయాన్ని తేలికపాటి బ్యాండేజ్ తో కప్పడం,వైద్యున్ని సంప్రదించి రేబిస్ వ్యాధి నిరోధక టీకా, టీటీ ఇంజక్షన్,అదేవిధంగా కరిచిన కుక్క యొక్క ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, టీకాలు కుక్క కరిచిన రోజు, మూడో రోజు,ఏడవ రోజు, 14వ రోజు,28వ రోజు రేబిస్ నివారణ టీకాలు తప్పకుండా ఇప్పించుకోవాలన్నారు . ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ వేణు ప్రసాద్ పశువైద్య సిబ్బంది తిప్పర్తి శ్రీకాంత్, అజయ్ కుమార్, పాల్గొన్నారు.

# యాదగిరి గుట్ట వార్త

## నగర సంకీర్తన



**రాజాపేట, జనవరి 29 ప్రభాతవా**

రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి గురువారం ఉదయం భీష్మ ఏకాదశి సందర్భంగా నగర సంకీర్తన చేశారు. మార్కుక్ శ్రీ బావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజాపేట లోని ప్రధాన వీధుల గుండా ఆ గ్రామంలోని పలు ఆలయాలను దర్శించుకుని నగర సంకీర్తన కొనసాగించారు. హరే రామ నామ జపంతో ఈ సందర్భంగా గ్రామమంతా మార్మోగింది. అంతకుముందు ఆలయంలో కొలువైన దేవత మూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉప్పల శ్రీనివాసులు, నాళ్ల శేఖర్ బిర్రు శ్రీనివాసులు, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, కూనూరు బిక్షపతి, బిర్రు భాగ్యలక్ష్మి, భోగ లత, చామకూర అరుణ, పరమేశ్వరి తదితరులు ఉన్నారు. మండలంలోని రఘునాథపురం, చల్లూరు, కాల్వపల్లి గ్రామాలలో ఏకాదశి నగర సంకీర్తన సాగింది.

## ఎడ్ల బాలలక్ష్మిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**రాజాపేట, జనవరి 29, ప్రభాతవార్త :**



రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మిని గురువారం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. ఇటీవల బాలలక్ష్మి తండ్రి పాపయ్య మృతి చెందగా పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మనోధైర్యాన్ని అందించారు. రాజపేట మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్, మాజీ సర్పంచి రామిండ్ల నరేందర్ తదితరులున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు ట్రాక్టర్ల పట్టివేత

**రాజాపేట జనవరి 29 ప్రభాతవా**

రాజాపేట మండలం రఘునాథపురం రెవెన్యూ పరిధిలోని వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామానికి చెందిన ఆరు ఇసుక ట్రాక్టర్లను తహసిల్దార్ వల్లపు ప్రదీప్, ఆర్ఐ పల్లెపాటి నరసింహులు, జిపిఓ చింతల గణేష్ బృందం సంఘటనా స్థలంలో పట్టుకున్నారు. గురువారం పక్కా సమాచారం మేరకు తహసిల్దార్ బృందం వాగు వద్దకు వెళ్లగా ఎలాంటి అనుమతులు లేకుండా దొంగతనంగా ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తుండడంతో అట్టి ఆరు ట్రాక్టర్లను పోలీసుల సహకారంతో పోలీసు స్టేషన్ కు తరలించారు. ఇటీవల 14 ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని 5000 రూపాయలు చొప్పున జరిమానా విధించినప్పటికీ మార్పు రావడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ట్రాక్టర్ల యజమానులపై డ్రైవర్లపై కేసులు నమోదు చేసి భారీ జరిమానా విధించాలని, మరోసారి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేలా లిఖితపూర్వకంగా హామీ తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలి



తుంగతుర్తి . జనవరి 29. ప్రభాత వా

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా కొనసాగించాలని, కార్మికుల హక్కులను హరించి వేసే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని సి.పి.ఐ. (ఎంఎల్ )మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో తహశీల్దార్ శ్రీ దయానంద్ సిపిఐ(ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మతోన్మాద ఫాసిస్టు విధానాలను కొనసాగిస్తూ, గ్రామీణ వ్యవసాయ కూలీల హక్కులను, కార్మికుల హక్కులను హరించే విధంగా చట్టాలను సవరిస్తూ, దళారీ పెట్టుబడిదారీ, కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తుందని ఆరోపించారు. అందులో భాగంగానే 150 సంవత్సరాల క్రితం కార్మికులు కొట్లాడు సాధించుకున్న ఎనిమిది గంటల పని హక్కును, ఒక కలం పోటుతో నాలుగు లేబర్ కోడ్ చట్టాలుగా విభజించి కార్మికుల హక్కులను హరించి వేసింది అన్నారు. 12 గంటల పని విధానంతో కార్మికుల అదనపు శ్రమను కార్పొరేట్ వర్గాలకు దోచిపెడుతుందని దుయ్య పట్టినారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు అంతో ఇంతో ఉపాధి కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరు కార్చి రద్దు చేయాలని కుట్ర పన్నిందన్నారు. నూతన విద్యుత్ బిల్లు ద్వారా రైతాంగం పై పెనుబారం మోపనుందని ఆరోపించారు . రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అందుకని ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దుచేసి, ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా నూతన విద్యుత్ బిల్ చట్టాన్ని వెనక్కి తీసుకొని, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధర చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. లేని ఎడల రాబోవు రోజులలో అన్ని ప్రజా సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామ్రేడ్ గొడ్డలి నరసన్న, నాయకులు మామిడి సుధాకర్, గుండ గాని వెంకన్న, రాముల నాయక్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పట్ల సమాజాన్ని విద్యార్థులు జాగృతం చేయాలి

సూర్యాపేట, జనవరి29, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నియమ నిబంధనలు పాటించడం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని చుట్టుప్రక్కల వారిని చైతన్యవంతం చేయాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ,తెలిపారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా సూర్యాపేట పట్టణానికి చెందిన ఎమ్మెస్సార్ పాఠశాల యజమాన్యం విద్యార్థులు చేపట్టిన రోడ్డు భద్రతా కార్యక్రమం ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం చాలా మంచి ఉద్దేశమని వారిని అభినందించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి అంటూ రూపొందించిన పోస్టర్లను సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆవిష్కరించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. హెల్మెట్ ధరించడం సీటు బెల్టు పెట్టుకోవడం అతివేగాన్ని నివారించడం వంటి పోస్టర్లను విద్యార్థులతో కలిసి ఎస్పీ గారు ఆవిష్కరించారు. విద్యార్థులు నిరంతరం శ్రమించాలని, కష్టపడి చదువుకోవాలని ఉన్నత ఆశయాలతో ముందుకు వెళ్లాలని కోరారు, నిత్యం శ్రమించే వారు జాతి శ్రేయస్సు కోసం జాతి రక్షణ కోసం పాటుపడతారని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల తల్లిదండ్రులను చుట్టుపక్కల వారిని చైతన్యవంతం చేయాలని ప్రతి ఒక్క విద్యార్థి అంబాసిడర్ గా ఉండాలని కోరారు. ప్రమాద రహిత జిల్లాగా సూర్యాపేటలో చూపించడం అందరి బాధ్యత అని కోరారు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆదిత్య, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎమ్మెస్సార్ పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, పాటశాల విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమం అనంతరం పాఠశాల విద్యార్థులు సూర్యాపేట పట్టణ ముఖ్య కూడలలో కార్యక్రమాలు నిర్వహిస్తూ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధరించాలంటూ వాహనాలకు స్టిక్కర్లను అంటి పెడుతూ అవగాహన కల్పించారు.

# సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలి

మోతె, జనవరి 29 ప్రభాతవార్త.

.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలని టీఎస్‌సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం మోతె మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన టీఎస్‌సీపీఎస్ఈయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించిన డీఏ ఏరియర్స్ ను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు రెండున్నర లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల చిరకాల స్వప్నం అతి త్వరలో నెరవేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో ఎంఈఓ గోపాల్ రావు, ముంత శ్రీను, బ్రహ్మచారి, కిరణ్, మజీద్, రాములు, జానయ్య, నవీన్, శ్రీకాంత్ రెడ్డి, కాంతరెడ్డి, క్రాంతి కుమార్, రఘు నాయక్, కృష్ణవేణి, సమతా, మోనిక, ఉషశ్రీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్.. జనవరి 29 ప్రభాతవార్త

....గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించే సీఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. క్రీడాకారులు మండల స్థాయిలో జరిగే పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా రాష్ట్రస్థాయిలో రాణించాలన్నారు. ఈ క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు మండల స్థాయి నాయకులు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత నాగం సుధాకర్ రెడ్డి నాగం జయసుధ సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ గుగులోతు కృష్ణ నాయక్ జటంగి సరితక్రిష్ణ జటంగి నాగలక్ష్మి మ్రగణేష్ పాండవుల లింగన్న ఎంపీవో శశికళ మండల విద్యాధికారి రాములు నాయక్ వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.



# సూర్యాపేట వార్త



## సూర్య క్షేత్రానికి అంబికా అగర్భత్తి షైనింగ్ గ్లో బోర్డు విరాళం




జాజిరెడ్డిగూడెం, జనవరి 29(ప్రభాతవార్త)

:సూర్యాపేట జిల్లా జాజిరెడ్డిగూడెం మండలంలోని అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రానికి అంబికా దర్బార్ బత్తి సంస్థ (ఏలూరు, ఆంధ్రప్రదేశ్) ఆధ్వర్యంలో 20!!3 సైజ్ గల షైనింగ్ గ్లో బోర్డును విరాళంగా అందజేశారు. భగవంతుడికి భక్తుడిని అనుసంధానించే సేవలో భాగంగా ఈ గ్లో బోర్డును స్వామివారి ఆలయానికి సమర్పించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా అంబికా దర్బార్ బత్తి సంస్థ చైర్మన్ అంబికా కృష్ణ, డైరెక్టర్లు అంబికా రామాంజనేయులు (ఆల్ ఇండియా అగర్భత్తి మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్), అంబికా రాంచందర్ రావులకు ఆలయ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది. ఈ షైనింగ్ గ్లో బోర్డు వల్ల ఆలయ సౌందర్యం మరింత ఇనుమడించిందని భక్తులు తెలిపారు

## వేసవి నీటి ఎద్దడి నివారణపై ముందస్తు ప్రణాళిక సమావేశం

జాజిరెడ్డిగూడెం, జనవరి 29 (ప్రభాత వార్త)



:జాజిరెడ్డిగూడెం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో పి. ఝాన్సీ అధ్యక్షతన నూతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సన్నాహక సమావేశం నిర్వహించారు. రానున్న వేసవి కాలంలో మండలంలోని ఏ గ్రామంలోనూ త్రాగునీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపీడీవో సూచించారు. ఈ సందర్భంగా నీటి వనరుల వినియోగం, సంభవించే సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఆర్‌డబ్ల్యూఎస్ రమేష్, ఏఈఈలు అశోక్, నవీన్, ఎంపీవో గోపి, నూతన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో అధ్యయనోత్సవాలు ప్రారంభం

జాజిరెడ్డిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త)



:శ్రీ యోగానంద లక్ష్మీ మ్రనరసింహస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయ విధానాలతో ఈ ఉత్సవాలు నిర్వహించబడ్డాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ అధ్యయనోత్సవ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాంబాబు, ఆనంద్, పవన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జీయర్ వెంకట నరసింహాచార్యులు, వరదాచార్యులు వేద పారాయణం చేశారు. అలాగే భరత్ కుమార్‌తో పాటు ఇతర ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## బిజెపితోనే పట్టణాల అభివృద్ధి

**చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త.**

మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందించే నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపాలిటీ ఎన్నికలలో మెజార్టీగా బిజెపి కౌన్సిలర్ లను గెలిపించి చౌటుప్పల్ మున్సిపాలిటీ పై కాషాయం జెండాను ఎగరవేయాలని బిజెపి జిల్లా నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థి రమణగోని శంకరయ్య పిలుపునిచ్చారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులలో రెండో రోజు గురువారం నామినేషన్ల దాఖలుకు ముందుగా బిజెపి అభ్యర్థులు, నాయకులు, మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ పార్టీ శ్రేణులు ఇతర పార్టీల ఒత్తిడిలకు, ప్రలోభాలకు గురికాకుండా ఐక్యంగా ఉండి పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష ్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ రోజు 10 వార్డులకు 10 మంది అభ్యర్థులు తమ తమ నామినేషన్లను దాఖలు చేశారు. అందులో రెండవ వార్డు అభ్యర్థిగా పోలేపల్లి లక్ష్మీ ్మ ముత్తయ్య, మూడో వార్డు అభ్యర్థిగా రమణగోని దీపిక శంకరయ్య, నాలుగో వార్డు అభ్యర్థిగా ఊదరి శంకర్, ఆరో వార్డు అభ్యర్థిగా ఆలే శ్రీలత చిరంజీవి, పదో వార్డ్ అభ్యర్థిగా మసనం సంగీత శ్రీనివాస్, 11వ వార్డు అభ్యర్థిగా పోలోజు శ్రీధర్ బాబు, 12వ వార్డు అభ్యర్థిగా గుండ్ల శివ, 14వ వార్డు అభ్యర్థిగా మార్గం పూజ శివ, 18 వ వార్డు అభ్యర్థిగా బుడ్డ సురేష్, 19వ వార్డు అభ్యర్థిగా రమణగోని శంకరయ్యలు వందల మంది కార్యకర్తలు, మహిళలతో కలిసి మూడో వార్డులోని ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేసి అక్కడ నుండి



పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి చౌటుప్పల్ పట్టణంలోని రామాలయంలో శ్రీరాముడు ఆశీస్సులు తీసుకొని పట్టణంలోని నామినేషన్ కేంద్రానికి భారీ ర్యాలీగా వెళ్లి తమ తమ నామినేషన్ లను దాఖలు చేశారు. కాగా రెండవ వార్డుకు, 19 వ వార్డుకు నామినేషన్లు దాఖలు చేసిన రమణగోని దీపిక, రమణగోని శంకరయ్య లు భార్యా భర్తలు కావడం విశేషం, వీరిద్దరు కూడా లింగోజిగూడెం గ్రామ సర్పంచులు గా పనిచేసిన వారే, గత మున్సిపాలిటీ ఎన్నికల్లో వీరిద్దరూ పోటీ చేసినప్పటికీ కొద్ది తేడాతో ఓటమి చెందారు. ఈ సారి ఎలాగైనా తాము గెలవడమే కాకుండా మెజార్టీ కౌన్సిలర్లను గెలిపించుకొని మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని పట్టుదలతో పని చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, రమణగోని దీపిక శంకరయ్య, ముత్యాల భూపాల్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, దాసోజు బిక్షమాచారి, తడక సురేఖ, గోశిక నీరజ, వనం ధనంజయ, కడారి ఐలయ్య, ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, పుర ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీలో రెండవ రోజు 59 నామినేషన్లు దాఖలు

**చౌటుప్పల్, జనవరి 29 ప్రభాతవార్త**

రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణలో భాగంగా గురువారం రెండవ రోజు 59 నామినేషన్లు దాఖలు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను రెండవ రోజు నామినేషన్ల స్వీకరణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల నుంచి 15, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల నుంచి 16, బిజెపి నుంచి 15, సీపీఐ నుంచి 5, సిపిఎం నుంచి 2, టిఆర్పి నుంచి 2, స్వాతంత్రులు 4 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల



అధికారులు వెల్లడించారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా అధికారులు ఈ నామినేషన్లను స్వీకరించిన్నట్లు అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, తహసీల్దార్ వీరాబాయి లు తెలిపారు.

## ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణమహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 8:**

హాలియా మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబదేవి సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి శివ వీరబ్రహ్మేంద్రస్వామి 21వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని దేవాలయ అర్చక పురోహితులు గొట్టిముక్కల నర్సిహ్మాచార్యులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం తెల్లారుజమున సుప్రభాత సేవ, గణపతి పూజ, మూల విరాటులకు పంచసూక్త పారాయణంతో పంచామృత అభిషేకం, విష్ణు సహస్రనామ పారాయణం, కళ్యాణమూర్తులకు అభిషేకం, బిందెతీర్థం, ఎదుర్కోలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం హాలియా పురవీధుల్లో కోలాటాలు, డప్పు వాయిద్యాల మధ్య స్వామి వారి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు మలిగిరెడ్డి లింగారెడ్డి, కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాతోజు ఎల్లయ్యాచారి, కటకం మురళి చారి, కమిటీ సభ్యులు నా రోజు సత్తయ్య చారి, కటకం శంభాయ చారి, మేలోజు శ్రీనివాస్ చారి, సోనగంటి సాగరాచారి, చేకూరి కొండల చారి, సత్యనారాయణ, ఓరువాల నాగాచారి, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, బొడ్డుపల్లి వెంకటాచారి, కాతోజు కృష్ణమాచారి, నారాయణ చారి, ముమ్మడి వెంకటాచారి, సోనగంటి రవి చారి, బ్రహ్మాచారి, శివకుమార్ చారి, యుగంధర్ చారి, రమేష్ చారి, నరేంద్ర చారి, రాజయ్య చారి, యోగి చారి, గణేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## సొంత గూటికి చేరిన మాజీ కౌన్సిలర్

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 28:**



హాలియా మున్సిపాలిటీ 6వ వార్డుకు చెందిన అన్నేపాక శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీని వీడి గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ కోటి రెడ్డి, నోముల భగత్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ ఎన్నికల సమన్వయకర్త తిప్పన విజయ సింహ రెడ్డి, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మెన్ యడవల్లి విజేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సాధం సంపత్ కుమార్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పిఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



**మాడుగులపల్లి, జనవరి 29ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సమస్యల పై నిరంతరం పోరాడే పిఆర్టీయూ టీ ఎస్ 2026 నూతన డైరీ, క్యాలెండరును గురువారం స్థానిక తహసీల్దార్ సరోజ పావని,ఎంపిడిఓ వంశీదర్, కేజీబీవీ ఎస్ ఓ సునీత ల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పిఆర్టీయూ మండల అధ్యక్షులు మద్దిరాల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన హక్కులపై నిరంతరం ఉద్యమించే ఏకైక ఉపాధ్యాయ సంఘం. పిఆర్టీయూ టీ ఎస్ ( ప్రోగ్రెస్సివ్ రికగ్నిస్డ్ టీచర్స్ యూనియన్ ) అని అన్నారు. కార్యక్రమం లో వారి వెంట కన్నెకల్ కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు కార్లోస్, సయ్యద్ రావుఫ్, శ్రీనివాస్ రావు,భిక్షం,శేఖర్ రెడ్డి, రమేష్, వెంకన్న, మధుసూదన్ రెడ్డి కేజీబీవీ ఉపాధ్యాయనీలు తదితరులున్నారు.




## మున్సిపల్ సాధారణ రెండవ ఎన్నికలలో రెండవ రోజు 49 నామినేషన్లు.



**తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా తిరుమలగిరి మున్సిపాలిటీ లోని 15 వార్డులకు గాను రెండవ రోజు 49 నామినేషన్లు దాఖలు అయ్యాయని మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తెలిపారు నామినేషన్లు ఇండిపెండెంట్ 5 బిఆర్ఎస్ 18 బిజెపి 9 కాంగ్రెస్ 24 సిపిఐఎం 1 చొప్పున నామినేషన్లు దాఖలు అయ్యాయి మొత్తం సమయం ముగిసేటప్పటికీ 49 నామినేషన్లు రెండవ రోజు వచ్చాయని తెలిపారు. ఒకటవ రోజు రెండవ రోజు మొత్తం నామినేషన్లు 508 వచ్చాయని ఆయన తెలిపారు రెండవ రోజు ఆలస్యంగా నామినేషన్ వేయడానికి వచ్చి సమయం అయిపోయినప్పటికీ గేటు లోపలికి ఉన్నందున ఐదు గంటలకు సమయం అయిపోయిన ఐదున్నర వరకు ఉండి వచ్చిన వారి వద్ద నుండి నామినేషన్లు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ స్వీకరణలో జాప్యం చేయరాదు



**చౌటుప్పల్ జనవరి 29 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పురపాలక శాఖ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా గురువారం రెండో రోజు జిల్లా అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు సందర్శించి నామినేషన్ల ప్రక్రియను పర్యవేక్షి ంచారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకటరామిరెడ్డి తో కలిసి నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి స్వీకరణ సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నామినేషన్ల స్వీకరణ నిర్వహించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక ఏర్పాటు చేయాలని పోలీసులను కోరారు. నామినేషన్ స్వీకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా పాదరచకంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరా బాయ్, మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, రెవిన్యూ అధికారి అంజయ్య, ఎన్నికల రిటైర్నింగ్ అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాలియా మున్సిపాలిటీలో 40 నామినేషన్లు దాఖలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 29:**

మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు హాలియా మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను గురువారం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు 40 నామినేషన్లను దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 19, బిఆర్ఎస్ నుంచి 13, బిజెపి నుంచి 2, బీఎస్పీ నుంచి ఒకటి ఇండిపెండెంట్ అభ్యర్థులు 5 మంది తమ నామినేషన్ల పత్రాలను అధికారులకు సమర్పించారు. అదేవిధంగా మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు సలహాలను తెలియజేశారు.

## రిపబ్లిక్ డే నాడు మోదీ అహంకారం - రాహుల్ గాంధీ రాజకీయ పరిపక్వత

**జాజిరెడ్డిగూడెం జనవరి 29 (ప్రభాత వార్త)**

:మన దేశ 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత శ్రీ రాహుల్ గాంధీకి సంప్రదాయంగా కేటాయించబడే ముందువరుస సీటును నిరాకరించడం ద్వారా ప్రధాని నరేంద్ర మోదీ ఉద్దేశపూర్వకంగా అవమానించారని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి పత్రిక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు.ఇది కేవలం ప్రోటోకాల్ లోపం కాదని, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, రాజ్యాంగ విలువలకు విరుద్ధమైన రాజకీయ ప్రవర్తనకు నిదర్శనమని ఆమె విమర్శించారు. బీజేపీ రాజకీయ సంస్కృతిలో చోటు చేసుకున్న ఆందోళనకరమైన మార్పును ఈ ఘటన స్పష్టంగా ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.140 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అధికారంలో ఉన్నా లేక ప్రతిపక్షంలో ఉన్నా ప్రజాస్వామ్య సంస్థలు, రాజ్యాంగ విలువలకు, ప్రతిపక్ష గౌరవానికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇచ్చామని ఆమె గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతను ఇంత అవమానకరంగా వ్యవహరించిన దాఖలాలు గతంలో ఎప్పుడూ లేవని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల్లోనూ శ్రీ



రాహుల్ గాంధీ ఈ ఘటనపై మౌనం, గౌరవం, గాంభీర్యంతో స్పందించడం ఆయన రాజకీయ సంస్కారం, విలువల ఆధారిత నాయకత్వానికి నిదర్శనమని డా. రేఖ పేర్కొన్నారు. ఇది బలహీనత కాదని, సిద్ధాంతాలు-విలువలపై నిర్మితమైన బలమైన నాయకత్వానికి ప్రతిరూపమని స్పష్టం చేశారు.దేశానికి అవసరమైనది విభజన, అవమానం, అహంకార రాజకీయాలు కాదని, ఐక్యత, సమన్వయం, పరస్పర గౌరవం, ప్రజాస్వామ్య బలపాటే లక్ష్యంగా పనిచేసే రాహుల్ గాంధీ నాయకత్వమే దేశ భవిష్యత్తుకు అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు.

## భూములను రీ సర్వే చేయుటకు గ్రామాలలో గ్రామసభలు నిర్వహించాలి.




**సూర్యాపేట, జనవరి 29, ప్రభాతవార్త**

:సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని విసి చాంబర్లో గురువారం ఆర్డీవోలు, తహసిల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల రీసర్వే కొరకు పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక అయిన నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం, జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం, హుజూర్నగర్ మండలం లక్కవరం గ్రామాలలో ఈ నెల 31 వ తేది న అలాగే అనంతగిరి మండలం గొండ్రియాల, గరిడేపల్లి మండలం లక్కవరం, సూర్యాపేట మండలం యండ్లపల్లి గ్రామాలలో ఫిబ్రవరి 3 వ తేదీన గ్రామ సభలు నిర్వహించి రీ సర్వే ఎలా చేస్తారో వివరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ గ్రామ పరిధిలో ఉన్న సర్పంచ్ లు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ పెద్దలు, భూములు ఉన్న రైతులు తప్పక పాల్గొనవలసిందిగా కోరారు.భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, ప్రజావాణి పిర్యాదులను వేగవంతంగా పరిష్కరించాలని, కోర్ట్ కేసులకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో గోడౌన్ లు నిర్మించేందుకు గ్రామాలలో స్థలాలు గుర్తించాలని సూచించారు.జనాభా లెక్కింపు మొదటి విడత ఏప్రియల్ 2026 నుండి సెప్టెంబర్ 2026 వరకు అలాగే రెండవ విడత ఫిబ్రవరి 2027 నుండి ప్రారంభం అవుతుంది కాబట్టి ఒక్క ఇల్లు కుడా తప్పిపోకుండా ప్రతి ఇల్లు ఎదో ఒక్క ఛార్జి లో వచ్చేలా మ్యాపింగ్ చేసి ఛార్జ్ మాస్టర్ రిజిస్టర్ ను ఈ నెల 31 లోపు నివేదిక ఇవ్వాలని తెలిపారు.త్వరలో జరిగే ఇంటర్ వార్షిక పరీక్షలకు డిప్యూటీ తహసీల్దార్ లకు ఫ్లయింగ్ స్క్వాడ్స్ గా డ్యూటీలు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామారావు,డి ఆర్ డి ఓ ఇంచార్జి పిడి శిరీష,ఏ డి ఎస్ ఎల్ ఆర్ శ్రీనివాసరెడ్డి,ఏ ఓ సుదర్శన్ రెడ్డి, సూపరింటెండెంట్లు సంతోష్, కిరణ్ సాయి గౌడ్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట మున్సిపల్ ఎన్నికలకు శంఖారావం

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

: యాదగిరిగుట్ట,ఆలేరు మున్సిపల్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఇప్పటికే రంగంలోకి దిగింది. ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో నిర్వహించిన సన్నాహక సమావేశం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశానికి ఆలేరు, యాదగిరిగుట్ట మున్సిపాలిటీల ఇన్చార్జిగా ఉన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా హాజరై పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపారు.సమావేశంలో మాట్లాడిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ఈసారి ఎక్కడా లోపం లేకుండా పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని సూచించారు. ముఖ్యంగా బూత్ స్థాయిలో బలమైన కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి వార్డులో బాధ్యతాయుతమైన నాయకత్వం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇంటి ఇంటి ప్రచారం, ఓటర్లతో ప్రత్యక్ష సంభాషణే విజయం సాధించే మార్గమని ఆయన స్పష్టం చేశారు. పార్టీపై నమ్మకం పెరిగేలా క్రమశిక్షణతో కూడిన ప్రచారం నిర్వహించాలని సూచించారు.అలాగే అభ్యర్థుల ఎంపికలో పార్టీ గెలుపే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకుంటామని, వ్యక్తిగత ఆశయాలకన్నా పార్టీ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. అంతర్గత విభేదాలకు చోటు లేకుండా ఐక్యంగా ముందుకు సాగితే యాదగిరిగుట్ట,ఆలేరు మున్సిపాలిటీ ల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు, వార్డు స్థాయి ఇన్చార్జీలు, యువ నాయకులు, మహిళా విభాగ ప్రతినిధులు పాల్గొని తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. ఎన్నికల కార్యాచరణ, ప్రచార విధానం, ఓటర్ల చేరికపై విస్తృతంగా చర్చ జరగడంతో సమావేశం ఉత్సాహభరితంగా కొనసాగింది.

## అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తా

**మిర్యాలగూడ, జనవరి 29.**

ప్రభాతవార్త:.

ఈ ప్రాంత సమస్యలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం పై తమకు అవగాహన ఉందని తనకు అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని 15వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొంగరాల జయమ్మ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం ఆమె పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులతో కలిసి భారీ ర్యాలీ గా ఎన్నికల అధికారులకు తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే వార్డు ప్రజల సహకారంతో గెలిపిస్తే అందరికీ అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో వార్డు సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆమె వెంట నాయకులు గోపి, బొంగరాల కిరణ్, మచ్చ నాగయ్య, నగేష్ ఉన్నారు.



## సౌఖ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు నాప్కిన్స్ అందజేత.

**ఆత్మకూరు ఎం జనవరి 29 ప్రభాత వార్త.**

మండలంలో కూరెళ్ళ ఉన్నత పాఠశాలలో సౌఖ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలికలకు ఫౌండేషన్ నిర్వాహకురాలు విశ్వనాథుల మోనిక అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు కౌమార దశలో ఉన్న మార్పులు పీరియడ్స్ సంభవించినప్పుడు విషయాలు బయటకు చెప్పకుండా బిడియా పాడుతుంటాయని ఆమె అన్నారు బాలికలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆరోగ్యపరమైన విషయాలు పరిశుభ్రత నాణ్యమైన డిస్పోజల్ గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ఏ వెంక రెడ్డి ఉపాధ్యాయ బృందం శ్రీను జానయ్య, కోరే లత తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## నామినేషన్ల కోలాహలం..

రెండు రోజు 176 నామినేషన్ దాఖలు కమిషనర్ శ్రీనివాస్

**మిర్యాలగూడ, జనవరి 29 ప్రభాతవార్త**







రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం మిర్యాలగూడ మున్సిపాలిటీ 48 వార్డులలో 176 నామినేషన్లు దాఖలైనట్లు సహాయ ఎన్నికల అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. దాఖలైన నామినేషన్లలో బీజెపి 13, సిపిఎం పార్టీ నుంచి 5 నామినేషన్లు, కాంగ్రెస్ పార్టీ నుంచి 79 నామినేషన్లు, బిఆర్ఎస్‌పార్టీ నుంచి పోటీ చేసే కౌన్సిలర్ అభ్యర్థులు 67, ఇండిపెండెంట్ గా 11 అండి అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేశారు. నామినేషన్లను దాఖలు చేసేందుకు 24 వార్డులకు జ్యోతిరావు పూలే భవన్ మరో 24 వార్డులకు అంబేద్కర్ భవన్ నామినేషన్ దాఖలు చేసేందుకు కేంద్రాలు ఏర్పాటు చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, పార్టీలకు చెందిన వివిధ వార్డుల నుంచి పోటీ చేస్తున్నా అభ్యర్థులు డప్పు వాయిద్యాలతో ఆటపాటలతో కార్యకర్తలు తమ పార్టీల జెండా లు చేతబూని డాన్సులు చేస్తూ ఈలలు కొడుతూ కోలాహలంల నడుమ నామినేషన్ వేసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తాము పోటీ చేస్తున్న వార్డుల నుంచి మున్సిపల్ కార్యాలయ సమీపంలో గల నామినేషన్ దాఖలు కేంద్రాల వరకు భారీ ర్యాలీ నిర్వహించి హంగామా చేసి నామినేషన్ ప్రక్రియకు తరలి రావడంతో ప్రధాన రోడ్డులు నామినేషన్ కేంద్రాల పరిసరాలలో, కూడళ్లలో సందడి నెలకొంది. నామినేషన్ల దాఖలుకు గడువు చివరి రోజు ఈ నెల 30 శుక్రవారం కావడంతో వందల సంఖ్యలో నామినేషన్ దాఖలు కావచ్చు అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పట్టణంలోని 1 వార్డు అభ్యర్థినిగా గడ్డం దీపిక విజయ్, 47 వార్డుకు ఎండి అలీమ్, ఆరో వార్డుకు ఆడావత్ అశోక్ నాయక్ లు నామినేషన్ దాఖలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం

**సూర్యాపేట, జనవరి 29, ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికలపై గురువారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 28 నుండి నామినేషన్లను స్వీకరించడం జరుగుతున్నదని, అని మున్సిపల్ కేంద్రాలలో నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, 30 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11 పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని వెల్లడించారు. పార్టీల ఆధారంగా నిర్వహించే ఈ ఎన్నికలలో అభ్యర్థులు పాటించాల్సిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఎన్నికల ఖర్చుకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో వివరించడం జరిగిందని, అలాగే రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాటించాల్సిన నియమ, నిబంధనలపై వారికి వివరించినట్లు తెలిపారు. బ్యాలెట్ ద్వారా ఓటింగ్ నిర్వహించే మున్సిపల్ ఎన్నికలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నోడల్ టీములను ఏర్పాటు చేయడమే కాకుండా, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి ఏర్పాటు చేశామని, ఈ బృందాలు అన్నిటికి శిక్షణ ఇచ్చామని వెల్లడించారు .జిల్లాలో 2,26,586 మంది ఓటర్లు మున్సిపల్ ఎన్నికలలో ఓటు హక్కువినియోగించుకోనున్నారని తెలిపారు . హుజూర్నగర్, కోదాడ, నేరేడుచర్ల, సూర్యపేట, తిరుమలగిరి మున్సిపాలిటీలలో 141 వార్డులలో 372 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని, ఆర్ఓ,ఏఆర్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగిందని ,అలాగే ఎన్నికల సామాగ్రి పంపిణీకి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటుచేశామని,సూర్యాపేటలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.పెయిడ్ న్యూస్,ప్రకటనలు, సోషల్ మీడియా న్యూస్ తదితర న్యూస్ పై జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, పోటీలో ఉన్న అభ్యర్థులు ముందస్తు అనుమతులు తీసుకోవాలని కోరారు.అడిషనల్ కలెక్టర్ కె. సీతారామరావు ఎన్నికల షెడ్యూల్, నామినేషన్ల సందర్భంగా పాటించాల్సిన నియమ, నిబంధనలు తదితర వివరాలను వెల్లడించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి యు. వెంకటేశ్వర్లు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# పాతగుట్టలో ఘనంగా ధ్వజారోహణం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త**

:యాదగిరిగుట్టశ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధీనంలోని పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఉదయం అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల ఆరంభ సూచికగా ఆలయ ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.బ్రహ్మోత్సవాల ప్రారంభానికి ముందు స్వామివారికి ప్రత్యేక సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, అర్చన, అలంకార సేవలను ఘనంగా నిర్వహించారు. అనంతరం విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, కలశస్థాపన, నవరత్న సమర్పణ తదితర పూజా కార్యక్రమాలను ఆగమశాస్త్ర పద్ధతిలో వేదపండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హోమాలు, లఘు పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగా సాగాయి.అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఎగురవేయడంతో బ్రహ్మోత్సవాలు



అధికారికంగా ప్రారంభమైనట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భక్తులు గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ స్వామివారికి వివిధ వాహన సేవలు, ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ధ్వజారోహణం అనంతరం ఉత్సవ మూర్తులతో పల్లకీ సేవలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. లోక కల్యాణార్థం నిర్వహించే స్వామి-అమ్మవార్ల వివాహ మహోత్సవానికి ముక్కోటి దేవతలను ఆహ్వానించే క్రియనే ఈ ధ్వజారోహణమని ఆలయ అర్చకులు వివరించారు.

# ఘట్టంఆశావాహుల్లో టెన్షన్ ....టెన్షన్

**బి ఫాం ప్రకటనపై తొలగని ఆందోళగెలుపు గుర్రాల కోసం అన్వేషణ**

**ఆర్థిక వనరులున్న అభ్యర్థులకే నేతల గ్రీన్ సిగ్నల్యాదాద్రిలో వేడెక్కిన రాజకీయ వాతావరణం**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ నేటి సాయంత్రంతో ముగియనుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది. చివరి క్షణం వరకు అభ్యర్థిత్వంపై స్పష్టత రాకపోవడంతో ఆశావాహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.ప్రత్యేకంగా పార్టీలు విడుదల చేయాల్సిన బీ-ఫాం ప్రకటనపై ఆందోళన కొనసాగుతోంది. అధికారిక అభ్యర్థి ఎవరో తేలకపోవడంతో ఆశావాహులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పార్టీ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, కీలక నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు.ఇదిలా ఉండగా, పార్టీల్లో గెలుపు గుర్రాల కోసం అన్వేషణ ముమ్మరంగా సాగుతోంది. స్థానిక రాజకీయ సమీకరణలు, కుల సమీకరణలు, గత ఎన్నికల ఫలితాలను బేరీజు వేసుకుంటూ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో పార్టీలు నిమగ్నమయ్యాయి.అయితే, రాజకీయ వర్గాల్లో మరో చర్చ జోరుగా సాగుతోంది. ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్న అభ్యర్థులకే నేతల గ్రీన్ సిగ్నల్ లభిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఖర్చులు భరించగలిగే వారికే ప్రాధాన్యం దక్కుతోందన్న భావనతో కొందరు ఆశావాహులు నిరాశలో ఉన్నట్లు తెలుస్తోంది.మొత్తానికి నామినేషన్ల ముగింపు సమయం సమీపిస్తుండటంతో యాదాద్రి జిల్లాలో రాజకీయ ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. నేటి సాయంత్రం వెలువడే బీ-ఫాం జాబితాతో అసలు రాజకీయ చిత్రం స్పష్టమవుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**ఆశావాహుల్లో టెన్షన్.. టెన్షన్..**

నామినేషన్ వేయాలా? వద్దా? అన్న డైలమాలో కొందరు అభ్యర్థులు చిక్కుకున్నారు. పార్టీ నుంచి బీ-ఫాం వస్తుందన్న నమ్మకంతో కొందరు నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకున్నా, చివరి క్షణంలో పార్టీ మార్పులు చోటు చేసుకుంటాయన్న అనుమానంతో వెనుకడుగు వేస్తున్నారు. మరికొందరు స్వతంత్రంగా పోటీకి దిగాలా? లేక పార్టీ నిర్ణయాన్ని వేచి చూడాలా? అన్న ప్రశ్నల మధ్య నలుగుతున్నారు.

**గెలుపు గుర్రాల కోసం అన్వేషణ.**

..పార్టీల్లో ప్రస్తుతం ప్రధానంగా సాగుతున్నది గెలుపు గుర్రాల కోసం వేట. గత ఎన్నికల ఫలితాలు, వార్డు వారీగా ఓటర్ల సమీకరణ, కుల గణాంకాలు, స్థానిక ప్రభావశీలుల మద్దతు వంటి అంశాలను పార్టీలు సవివరంగా పరిశీలిస్తున్నాయి. గెలిచే అవకాశాలున్న అభ్యర్థులకే టిక్కెట్ ఇవ్వాలన్న లక్ష్యంతో పార్టీలు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఆరు మున్సిపాలిటీలో ఉండగా వాటి పరిధిలో 104 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి . నామినేషన్ల స్వీకరణలో భాగంగా గురువారం ఆలేరు మున్సిపాలిటీలో 25 మంది ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలో 21 మంది, మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో 34 మంది, పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 16 మంది చొప్పున నామినేషన్లను దాఖలు చేశారు. అలాగే చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 59 మంది ,భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో 103 మంది చొప్పున నామినేషన్లను దాఖలు చేశారు. జిల్లా వ్యాప్తంగా గురువారం 258 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు.

**ఆర్థిక వనరులే కీలకం?..**

.ఈ ఎన్నికల్లో మరో ప్రధాన చర్చగా మారింది ఆర్థిక వనరులున్న అభ్యర్థులకే నేతల గ్రీన్ సిగ్నల్ అన్న అంశం. ప్రచారం, నిర్వహణ, కార్యకర్తల సమీకరణ వంటి ఖర్చులు భరించగలిగే అభ్యర్థుల వైపే పార్టీ పెద్దలు మొగ్గు చూపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సామాన్య నేపథ్యం ఉన్న ఆశావాహుల్లో నిరాశ పెరుగుతున్నట్లు సమాచారం.

**పార్టీ ల్లో అంతర్గత అసంతృప్తి...**

టికెట్లు దక్కని పక్షంలో తిరుగుబాటు అభ్యర్థులు రంగంలోకి దిగే అవకాశముందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే కొందరు ఆశావాహులు స్వతంత్రంగా నామినేషన్లు వేయాలన్న దిశగా ఆలోచన చేస్తున్నారని తెలుస్తోంది. ఇది ఎన్నికల సమయంలో పార్టీలకు తలనొప్పిగా మారే పరిస్థితి ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.నేటి సాయంత్రం కీలకం...మొత్తానికి నేటి సాయంత్రంతో నామినేషన్ల ప్రక్రియ ముగియనుండటంతో యాదాద్రి జిల్లాలో రాజకీయ ఉష్ణోగ్రతలు తారాస్థాయికి చేరాయి. బీ-ఫాం ప్రకటన వెలువడిన తర్వాతే అసలు రాజకీయ చిత్రం స్పష్టమవుతుందని, అప్పటి వరకు ఉత్కంఠ తప్పదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# కేసులు తగ్గేవరకు క్యాంపు కొనసాగింపు



**మోతె జనవరి 29 ప్రభాతవార్త.**

.డయేరియా కేసులు పూర్తిగా తగ్గేవరకు ప్రత్యేక ఆరోగ్య క్యాంపును కొనసాగిస్తామని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. వెంకట రమణ తెలిపారు. గురువారం మోతె మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో కొనసాగుతున్న ఆరోగ్య క్యాంపును జెడ్పి సీఈఓ శిరీష, వైద్యశాఖ ఉన్నతాధికారులు, మండలాధికారులతో కలిసి పరిశీలించారు. గ్రామంలో చేపడుతున్న శానిటేషన్ పనులను సమీక్షి ంచారు.ఈ నెల 23న 11 మంది గ్రామస్తులు పని నిమిత్తమై మిరప తోటకు వెళ్లి అక్కడ కలుషిత నీటిని త్రాగడం వల్ల డయేరియా సోకినట్లు ప్రాథమికంగా నిర్ధారణ చేసినట్లు తెలిపారు. 25వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆరోగ్య క్యాంపును నిర్వహిస్తూ డయేరియా కేసులకు ఎప్పటికప్పుడు చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామస్తులకు ఆరోగ్య విద్యాబోధన చేస్తూ కాచి చల్లార్చిన నీటినే వడబోసి త్రాగాలని, భోజనానికి ముందు మరియు మల విసర్జన అనంతరం చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నీటి కలుషిత ప్రాంతాలను గుర్తించి పరీక్షల కోసం నీటి నమూనాలను నల్లగొండ నీటి నమూనా పరీక్ష కేంద్రానికి పంపించామని తెలిపారు. అలాగే మల నమూనాలను జీజీహెచ్, సూర్యాపేటకు పంపినట్లు వెల్లడించారు.ఇప్పటివరకు గ్రామంలో మొత్తం 82 డయేరియా కేసులు నమోదుకాగా, 66 మంది చికిత్స అనంతరం కోలుకున్నారని, మిగిలిన వారికి ఇంటి వద్దనే ఐ వి ఫ్లూయిడ్స్ అందిస్తూ చికిత్స కొనసాగిస్తున్నామని తెలిపారు. అత్యవసర చికిత్స కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రెండు బెడ్లు అందుబాటులో ఉంచినట్లు చెప్పారు.ఈ క్యాంపులో వైద్యాధికారి డా. భవాని, సతీష్, శ్రీనివాసరాజు , సైదులు,వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# వేసవికాలంలో నీటి ఎద్దడిని నివారించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

**బొమ్మలరామారం జనవరి 29 ప్రభాతవార్త:**



వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రతి ఒక్క పంచాయతీ కార్యదర్శి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా జెడ్ పి సీఈవో శోభారాణి అన్నారు. గురువారం మండల అభివృద్ధి కార్యాలయాన్ని సందర్శించి పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అనంతరం మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి గ్రామంలో నీటి ఎద్దడి ఉంటుందని ముందస్తు ప్రణాళిక తీసుకొని బోర్లు పనిచేయకపోతే రైతులు దగ్గర నుంచి బోర్లు పనిచేసే వాటిపై దృష్టి పెట్టి వారి దగ్గర నుంచి నీళ్లు ప్రజలకు అందేలా చూడాలని ఆమె సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ను సందర్శించి విద్యార్థుల ముఖాముఖి అయి పదో తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు....ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్ ఎంఈఓ రోజా రాణి మరియు పంచాయతీ కార్యదర్శులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు...

# మోత్కూర్ మున్సిపాలిటీ రెండో రోజు 34 దరఖాస్తుల స్వీకరణ

**మోత్కూర్ జనవరి 30 ప్రభాతవార్త**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులకు గాను 34 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు. గురువారం ఆయన పత్రిక ప్రకట విడుదల చేస్తూ ఒకటో వార్డులో 4 దరఖాస్తులు, రెండో వార్డులో3, మూడో వార్డులో 2, నాలుగో వార్డులో 3, ఐదో వార్డులో 3, ఆరో వార్డులో స్వతంత్ర అభ్యర్థి 1, ఏడో వార్డులో 4, 8వ వార్డులో3, తొమ్మిదో వార్డులు 5, పదో వార్డులో 1, 11వ వార్డులు 5, 12వ వార్డులో 1 నామినేషన్లు వచ్చినట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల స్వీకరణ రెండో రోజు వరకు కాంగ్రెస్ పార్టీ 10, బి ఆర్ఎస్ పార్టీ 8, బిజెపి పార్టీ 7, సిపిఎం పార్టీ 1, ఇండిపెండెంట్ అభ్యర్థులు 8 మంది దరఖాస్తులు చేసినట్లు ఎన్నికల అధికారి సతీష్ కుమార్ తెలిపారు.

# మలిఘట్టంలో కొలువుదీరిన సమ్మక్క

## జనసంద్రమైన చిన్న మేడారం

**రాజాపేట, జనవరి 29, ప్రభాతవా**

సమ్మక్క సారలమ్మ జాతర మలిఘట్టం గురువారం సాయంత్రం వేలాదిమంది భక్తజనం హాజరు కాగా భట్టి శ్రద్ధలతో సాగింది. పుట్టమన్నుతో గద్దెలను శుద్ధిచేసి శివసత్తుల పూనకాల మధ్య సమ్మక్క ప్రత్యేక పూజలతో గద్దె పైకి వచ్చింది.ఆదివాసిశక్తులైన ఆడబిడ్డల ఆరాధ్య దైవమైన సమ్మక్క తల్లి గురువారం రాజాపేట మండలంలోని చిన్న మేడారంలో అశేష భక్త జన ప్రవాహంతో నిండిన వనం నుంచి గద్దెకు సమ్మక్క తల్లి చేరుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా ఉప్పొంగిన భక్తి పారవశ్యం ఉగిసిపోయింది. జన జాతరలో వనదేవత గద్దెను చేరడంతో చిన్న మేడారం లో ఒక్కసారిగా భక్తకోటి పరవశించిపో యింది. సమ్మక్క తల్లి సల్లంగ సూడు తల్లీ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా భక్తిపారవశ్యం తో ఊగిపోయింది. పులిగుట్ట నుంచి నుంచి చిన్న మేడారం వరకు భక్తజనం సమ్మక్కకు జేజేలు పలుకు తూ ప్రణమిల్లింది. సమ్మక్క తల్లిని గద్దెకు చేర్చే ఘట్టం ఎలాంటి



ఆటంకాలు లేకుండా పూర్తయింది. సమ్మక్క రాక కోసం తెల్లవారుజాము నుం చే భక్తజనం తాకిడి మొదలైంది. సమ్మక్క తల్లి చిన్న మేడారం ఆలయానికి బయలుదేరిం దన్న సమాచారంతో చెట్టు, గుట్ట చేను చెలకల్లో లో ఉన్న భక్తులు చిన్న మేడారం వైపు తండోపతండాలుగా పరుగులు తీశారు. పులిగుట్ట నుంచి నుంచి చిన్న మేడారం మేడారం వరకు పొడవునా దారి మొత్తం జన సందోహంతో పోటెత్తింది. భక్తుల శివసత్తుల పూనకాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఎదురుకోళ్ల సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బ రికాయలు కొడుతూ భక్తజనం సమ్మక్కకు నీరాజనం పలికింది. పోలీసులు సైతం రెండు రోప్ పార్టీలు, రోడ్ క్లియరెన్స్ పార్టీలు ఏర్పాటు చేసి సమ్మక్కకు రక్షణగా నిలిచి గద్దె వద్దకు తీసుకొచ్చారు. బూరుగుపల్లి శివారులోని పులి గుట్ట నుంచి సాయంత్రం చిన్న మేడారం పూజారులు పులిగుట్టకు వెళ్లి కుంకుమ భరిణ రూపం లోని సమ్మక్కను తోడ్కొని వచ్చారు. సమ్మక్క పులిగుట్ట నుంచి వనదేవతైనా సమ్మక్క తల్లి జాతర ప్రాంగణం లోకి రాగానే అంతా ఒక్కసారిగా ఉద్వేగానికి లోనైంది. పోలీసుల సహకారంతో ఇలాంటి తొక్కిసలాట జరగకుండా ఈ దశలో పూజారులు చాలా జాగ్రత్తగా తల్లిని తీసుకొని ప్రధాన ద్వారం గుండా గద్దెపైకి చేరుకొని ప్రతిష్టిస్తారు. సమ్మక్క చిన్న మేడారం గుడిలోకి చేరుకోగానే ప్రాంగణమంతా శివ సత్తుల పూనకాలతో జై సమ్మక్క తల్లి నామస్మరణలతో దద్దరిల్లింది. పులిగుట్ట వద్ద ప్రత్యేక పూజలు ముగిసిన అనంతరం చిన్న మేడారం మేడారం గద్దెల ప్రాంగణానికి సరిగ్గా సాయంత్రం సమ్మక్క తల్లిని గద్దెపై ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా భక్తులు కోళ్ల వడిబియ్యము కొబ్బరికాయలు, తలనీలాలు చేశారు

## గద్దెలపైకి చేరిన సమ్మక్క సారల మ్మ



**ఆలేరు, జనవరి 29,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం కొలనుపాకలో గురువారం వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెలపై కొలువుదీరారు. భక్తుల కోలాహలం మధ్య, మేళ తాళాలు, డప్పులు, చప్పుళ్ల వాయిద్యాలతో శివసత్తుల మధ్య కోయ




పూజారులు కుంకుమ భరిణె రూపంలో ఉన్న వనదేవత లను వెదురు బొంగును గద్దెలపై కొలువు దీరడంతో ఒక్కసారిగా జాతర ప్రాంగణాలన్ని కిటకిట లాడాయి. చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి తుల్లలను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి కొబ్బరికాయలు, బెల్లం, కుంకుమ, పసుపు, నూతన వస్త్రాలు, సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వచ్చిన భక్తులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఎన్ ఎస్ డెవలపర్ సి ఈ ఓ సబితా రెడ్డి, టెంపుల్ అధ్యక్షులు సామ నారాయణ రెడ్డి, కోశాధికారి నీలిమ శేషాద్రి, ఉపాధ్యక్షులు ఎం శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం దురదృష్టకరం



**తుర్కపల్లి ,జనవరి 29 ప్రభాతవార్త**

ఫోన్ టాపింగ్, సిట్ విచారణకు రావాలని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నోటీసులు ఇవ్వడం దురదృష్టకరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. హామీలను నెరవేర్చమని అడిగితే విచారణలు, కేసులను పెట్టి బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. అలాంటి రాజకీయాలను మానుకోవాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సర్పంచులు బద్దు నాయక్, చౌదర్పల్లి సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీలు గిద్దె కరుణాకర్, ఏషాబోయిన రాజయ్య యాదవ్ ,ప్రతిభ రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు కల్లూరి ప్రభాకర్ రెడ్డి ,మాలోతు శ్రీను నాయక్ ,మేకల అమలా బాలకృష్ణ, నాయకులు సురేందర్, యాదగిరి ,సంతోష్ నాయక్, భాను ,భూపతి అజయ్, అనిల్ ,గణేష్, తిరుపతి, పాల్గొన్నారు

## పరమేష్ యువసేన సాయం

**రాజాపేట జనవరి 29 ప్రభాతవార్త**

బేగంపేట గ్రామానికి చెందిన జెల్ల పెద్దోళ్ల మణెమ్మ ఇటీవల మరణించగా కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున గురువారం 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు జెల్ల వెంకటయ్య, తులసి, గణేష్, జెల్ల భాస్కర్, జెల్ల పెద్దోళ్ల రమేష్ జెల్ల కర్ణకార్ కొత్తపల్లి ప్రసాద్ పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికలు: 25 నామినేషన్లు స్వీకర ణ

**ఆలేరు, జనవరి 29, ప్రభాతవార్త :**

రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా గురువారం ఆలేరు మున్సిపాలిటీలో మొత్తం 25 నామినేషన్లు స్వీకరించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి, బీజేపీ పార్టీ నుండి 6, బి.ఆర్.ఎస్ పార్టీ నుండి 10,కాంగ్రెస్ పార్టీ నుండి 6, ఇతరులు నుండి 3, ఈ నామినేషన్ ప్రక్రియలో మున్సిపల్ ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీఓ శ్రీ కృష్ణా రెడ్డి , మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి , మేనేజర్ జగన్మోహన్ , ఆర్వోలు వి. ఆంజనేయులు, సత్య ఆంజనేయ ప్రసాద్,, దూడల వెంకటేష్, అనురాధ, హేమంత్ కుమార్, అసిస్టెంట్ ఆర్వోలు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్న మేడారంలో జాతరలో లక్షల్లో మద్యం టెండర్

**రాజాపేట, జనవరి 29 : ప్రభాతవార్త**

మండలంలోని చిన్న మేడారంలో నాలుగు రోజులపాటు నిర్వహించే జాతరకు ఒకే వ్యక్తి మద్యం విక్రయించడానికి లక్షల్లో టెండర్ లో దక్కించుకున్నట్లు తెలుస్తుంది. జాతరలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు కొనసాగాయి. ఏ హోటల్ లో చూసిన మందుబాబులే దర్శనమిచ్చారు. విచ్చలవిడిగా మద్యం విక్రయించడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. జాతరలో ఇంత నిర్వాహకం జరుగుతున్న ఎక్సైజ్ అధికారులు మామూలు మత్తులో అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. దర్శనానికి వచ్చే భక్తులను కొబ్బరికాయ టికెట్టు ప్రత్యేక దర్శనం కోసం భక్తులు నానా ఇబ్బందులు పెట్టి డబ్బులు దండుకున్నారు. జాతరలో ఏర్పాట్లు సరిగ్గా లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## మదర్ డైరీ చైర్మన్ ను సన్మానించిన సర్పంచులు

**తుర్కపల్లి జనవరి 29 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామానికి చెందిన గుడిపాటి మధుసూదన్ రెడ్డి రెండవసారి మదర్ డైరీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గుజ్జవానికుంట తండా సర్పంచ్ గుగులోతు దుప్సింగు నాయక్, వేల్పు పల్లి గ్రామ సర్పంచ్ గుండా సిద్ధులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో మదర్ డైరీ మరింత ప్రగతి పథంలో నడవాలని ఆకాంక్షించారు

## ఆలయ కమిటీ చైర్మన్ ల ఏకగ్రీవ ఎన్నిక

**ఆలేరు, జనవరి 29, ప్రభాతవార్త :**



ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీ శ్రీ శతగిరి శంకర దానవయ్య వేంరవటం ప్రాంగణంలో జిల్లా మేరు సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్గా కొత్తకొండ కర్ణాకర్, ఆలయ చైర్మన్గా వెంపటి రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ నిర్మాణము అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పట్టణాలు, మండల శాఖ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు

## రాజాపేట ఎస్సైకి బిజెపి సన్మానం

**రాజాపేట జనవరి 29 ప్రభాతవార్త**

రాజాపేటకు నూతనంగా వచ్చిన ఎస్ఐ ని భారతీయ జనతా పార్టీ తరపున గురువారం సత్కరించారు. రాజాపేట మాజీ మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు మాజీ ఎంపీటీసీ రాజాపేట సర్పంచ్ కోయ మధు రాజాపేట పాల సెంటర్ మాజీ చైర్మన్ గాండ్ల నర్సింగరావు పట్టణ అధ్యక్షులు సాధనమైన శంకర్, వార్డ్ మెంబర్లు, సురేష్ భరత్ ఎస్సై ని సన్మానించిన వారిలో ఉన్నారు

## శిథిలావస్థలో ఉన్న కరెంటు స్తంభాలను తొలగించాలి

**ఆలేరు, జనవరి 29, ప్రభాతవార్త :**



గ్రామంలో శిథిలావస్థలో ఉన్న కరెంటు స్తంభాలను వెంటనే తొలగించాలని శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు అన్నారు. గురువారం ఆలేరు మండలం శ్రీనివాసపురం గ్రామంలో విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్, లైన్మెన్లు ఉపేందర్, వెంకటేష్, మల్లేష్‌తో కలిసి ప్రమాదకర స్థితిలో ఉన్న కరెంటు స్తంభాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో రైతుల వ్యవసాయ బావుల వద్ద లూజ్ లైన్ల కింద కొత్త కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కొత్తగా బోర్లు వేసుకున్న రైతులకు ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర నుంచి కరెంటు స్తంభాలు నాటాలని కోరారు. ఒకే ట్రాన్స్‌ఫార్మర్‌పై ఎక్కువ మోటార్లు ఉండటంతో తక్కువ వోల్టేజ్ సరఫరా అవుతున్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని వ్యవసాయ బావుల వద్ద మెయిన్ లైన్ కిందే మోటార్ లైన్ ఉండటంతో విద్యుత్ షాక్ ప్రమాదం ఉందని పేర్కొన్న ఆయన, అలాంటి ప్రాంతాల్లో మెయిన్ లైన్‌కు పక్కన మరో లైన్ వేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అలాగే కొత్తగా బోర్లు వేసిన రైతులు డీడీలు చెల్లించిన వెంటనే కొత్త ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయాలని విద్యుత్ శాఖ ఏఈ వెంకటేష్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం గ్రామ ఉపసర్పంచ్ గడ్డం ఇస్తారి, వార్డు సభ్యులు వడ్ల సోమయ్య, చౌడబోయిన లావణ్య రవి, చౌడబోయిన పోశమణి కనకయ్య, పోతారం కనకయ్య, చౌడబోయిన ఆంజనేయులు, చౌడబోయిన అనిత మహేష్, కొత్తపల్లి రేణుక మైసయ్య, చౌడబోయిన మైసయ్య, శ్రీను, రాజేష్, దండు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితో ముగియనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు

**నార్కట్ పల్లి ప్రభాతవార్త జనవరి 29**

భక్తుల కొంగుబంగారంగా వీరాజిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహింపబడుతున్నవి. ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం శ్రీ స్వామివారికి అష్టోత్తర శత కలశములచే అభిషేకము, సూర్య నమస్కారాలు, దీక్ష హోమములు, బలిహరణ, జయాధిహోమములు, మహా పూర్ణాహుతి , ధ్వజావరోహణము, త్రిశూల స్నానం, వసంతోత్సవం, మహనివేదన, నీరాజన మంత్రపుష్పము, సుహాసిని పూజ, క్షేత్రపాలక శ్రీ కాలభైరవ స్వామి విశేష అభిషేకములు, అవబృదము, పండిత సన్మానములు, మహదాశీర్వచనములు, వేదమంత్రోచరణల మధ్య ఘనంగా నిర్వహించారు. వేద పండితులు అల్లవరపు సుబ్రహ్మణ్య దీక్షిత అవధాని ఆలయ



ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ఆధ్వర్యంలో శైవాగమ శాస్త్ర ప్రకారం ఉత్సవాలకు ముగింపు సూచికైనటువంటి త్రిశూల స్నానం వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు మేళతాళాలతో స్వామి వారికి స్వామి వారి శక్తికి చిహ్నమైనటువంటి త్రిశూలం స్వామి వారి పుష్కరిణిలో త్రిశూల స్నానం నిర్వహించారు. ఈ ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు స్వామి వారి పుష్కరిని వద్ద బారులు తీరారు. క్షేత్రపాలక కాలభైరవ స్వామి ఆలయంలో నిర్వహించిన విశేష అభిషేకములను భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకొని దర్శించుకున్నారు. సాయంకాలం స్వామి అమ్మవార్లకు పుష్పోత్సవం, లక్ష పుష్పార్చన, ఏకాంత సేవలు,పవళింపు సేవ నిర్వహించారు. కార్యక్రమాలలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, కమిటీ సభ్యులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఇడుకుల్ల సంపత్,మల్లేష్ లింగస్వామి,శ్రవణ్,నల్ల అనిత శ్రీనివాస్ రెడ్డి, పూజారులు శ్రీకాంత్ శర్మ, సతీష్ శర్మ, శశిధర్ శర్మ, సీనియర్ అసిస్టెంట్ ఇంద్రసేనారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నర్సి రెడ్డి, సిబ్బంది మహేందర్ రెడ్డి, కుక్కల నరేష్, ధోని, రాంబాబు, శంకర్, రామలింగం, తదితరులు పాల్గొన్నారు. నేడు గజవాహన సేవతో ముగియనున్న ఉత్సవాలు.. ఈనెల 23న ప్రారంభమైన స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నేడు ఎల్లారెడ్డిగూడెం చెరువుగట్టు గ్రామాలలో నిర్వహించే గ్రామోత్సవంతో ముగియనున్నాయి. స్వామి అమ్మవార్లను గజవాహనంపై వేంచేయింపజేసి మేళతాళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించి అమ్మవారిని గుట్ట కింద ఉన్న పార్వతి దేవి ఆలయంలో ప్రవేశింపజేస్తారు. దీనితో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. గ్రామాలలో స్వామి వారి ఊరేగింపు సందర్భంగా ప్రజలు హారతులతో నీరాజనాలు పలుకుతారు.

# బాల్య వివాహ విముక్తు భారత్ క్యాంపెయిన్

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 29**

బాల్యవివాహాల పట్ల సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తు భారత్ క్యాంపెయిన్ తప్పక తోడ్పడుతుందని నార్కట్పల్లి సర్పంచ్ జేరిపోతుల భారత్ కుమార్ అన్నారు. గురువారం అశ్రీత స్వచ్ఛంధ సంస్థజస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్స్ సహకారం తో బాల్య వివాహల నిర్మూలన కొరకు ఏర్పాటు చేసిన "బాల్య వివాహ విముక్తు" ప్రచార రథం నార్కెట్పల్లి మండలం లోనీ నార్కెట్పల్లి ఎల్లారెడ్డిగూడెం గ్రామాలలో నిర్వహించారు. నార్కట్పల్లి గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ ఎల్లారెడ్డి గూడ గ్రామ సర్పంచ్ ఇల్లెందుల లింగస్వామి ఆయా గ్రామాలలో ప్రచారం రథయాత్రను ప్రారంభించారు. కార్యక్రమాలలో గ్రామ ప్రజలు, అంగన్వాడీ టీచర్స్ పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నేటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని, వాటి నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు అవగాహన కల్పించేదుకు స్వచ్ఛంధ సంస్థలు, ప్రభుత్వం కృషి చేస్తున్నాయని సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తు భారత్ కాంపెయిన్ లో భాగంగా "అశ్రీత సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్" సహకారంతో "బాల్య వివాహ విముక్త్ రథ యాత్ర" చేపట్టడం అభినందనందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నార్కెట్పల్లి ఉప సర్పంచ్ శిరీష ప్రవీణ్ రెడ్డి, వార్డ్ మెంబెర్స్, పంచాయతీ సెక్రటరీ సుభాన్ ఉద్దీన్, ఐసీడీస్ సూపర్వైజర్ సరిత ,అంగన్వాడీ టీచర్స్ గ్రామ ప్రజలు, అశ్విత ఎన్జీవో సోషల్ వర్కర్ ఝాన్సీ, డిసిపియు సిబ్బంది రేవతి , అంగన్వాడి టీచర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధికారిక బస్టాప్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 29**

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లే భక్తులతో నిత్యం రద్దీగా ఉండేటువంటి నార్కెట్పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో అధికారిక బస్టాప్ ను ఏర్పాటు చేయాలని ,నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు గ్రామ బిఎస్పి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిత్యం చాలామంది శ్రామికులు, విద్యార్థులు, ఉద్యోగస్తులు , నల్లగొండ జిల్లా కేంద్రంలోని, మరియు నార్కట్పల్లి మండల కేంద్రంలోని, వివిధ ప్రభుత్వ., ప్రవేటు సంస్థల్లో విద్యా ,ఉద్యోగ ,ఉపాధి దృష్ట్యా ప్రతిరోజు ,జిల్లా ,మండల కేంద్రానికి, గ్రామం నుంచి చాలామంది, మహిళలు, యువకులు, వృద్ధులు , వెళ్తూ ఉంటారు.ఈ వెళ్లే క్రమంలో గ్రామంలో సరైన



బస్ స్టాప్ లేక, గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, ముఖ్యంగా అంబేద్కర్ స్టార్చ్ ఎదురుగా, 100 నుంచి 200 మంది గ్రామానికి చెందిన ప్రయాణికులు, సరైన సమయంలో బస్సులు ఆగక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని గమనించి, సమస్యను శాశ్వతంగా రూపుమాపే దిశగా, ఈరోజు ఎల్లారిగూడెం బిఎస్పి తరపున గ్రామంలో, అంబేద్కర్ స్టాట్యూ ఎదురుగా, బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలోని ఆర్ .ఎం .ఓ కు వినతి పత్రం అందజేయగా దీనికి ఆర్. ఎం .ఓ గారు (ఆర్టీసీ డిపో రీజినల్ మేనేజర్ )సానుకూలంగా స్పందించిన , వెంటనే సమస్యను పరిష్కరించే దిశగా ఎల్లారెడ్డిగూడెం లో బస్ స్టాప్ ను ఏర్పాటు చేసి, ఉమ్మడి జిల్లాలోని ఏడు డిపోల నుంచి, వచ్చే బస్సులను ఎల్లారెడ్డిగూడెంలోని, అంబేద్కర్ స్టార్చ్ ఎదురుగా ఆగేవిధంగా చర్యలు తీసుకొని, గ్రామ ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక 12వార్డు సభ్యులు , బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు మేడి వాసుదేవ్ , డాక్టరేట్ గాదే వంశీధర్, బీఎస్పీ పార్టీ మండల కోశాధికారి పాలే మహేష్ , సోషల్ మీడియా ఇంచార్జ్ సిరిపంగి భూపాల్, గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దిలీప్ కుమార్, సీనియర్ నాయకులు మేడి అశోక్, నారపాక రాజు, సురేష్, మహేందర్, హరికృష్ణ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టీషర్ట్ ల పంపిణీ

**కట్టంగూర్, జనవరి 29, ప్రభాతవార్త,**

కట్టంగూర్ మండల స్థాయి సిఎం కప్ 2026 కబడ్డీ పోటీలకు మునుకుంట్ల గ్రామ కబడ్డీ జట్టుకి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, కట్టంగూర్ మాజీ జెడ్పిటిసి మాద యాదగిరిల ఆశీస్సులతో మునుకుంట్ల గ్రామ సర్పంచి గుల్లి నరేష్ టీ షర్ట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుకుంట్ల జట్టు క్రీడా పోటీల్లో మంచిగా రానించి, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్తులో క్రీడాకారులకు అన్ని



రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఇక కార్యక్రమంలో పందెనపల్లి, పరడ గ్రామ సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి ఫర్నిచర్ బహుకర ణ

**ఆలేరు, జనవరి 29, ప్రభాతవార్త:**

ఆలేరు మండలం కొల్లూరు గ్రామంలో గ్రామపంచాయతీ పాలకవర్గం కోరిక మేరకు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి తల్లిదండ్రులు, జనగాం సుశీల నరసింహారెడ్డి జ్ఞాపకార్థంగా గ్రామపంచాయతీకి అవసరమైన ఫర్నిచర్ను బహుకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు దాతలను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ఎల్లవేళలా సహకారం అందిస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాజుల దశరథ, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## చల్లూరు సమ్మక్క సారలమ్మ జాతర

**రాజాపేట జనవరి 29 ప్రభాతవార్త**

రాజపేట మండలం చల్లురు గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ తల్లి జాతర మహోత్సవాల్లో ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గురువారం రాత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల సుఖసంతోషాలు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులతో కలసి జాతర వేడుకల్లో పాల్గొని వారి సమస్యలు, అభ్యర్థనలు తెలుసుకున్నారు. సర్పంచి భీమగాని రూప బాల నరసయ్య బీర్ల ఐలయ్యను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో తాగునీటి పైప్ లైనుకు మరమ్మతులు

**అనంతగిరి జనవరి 28 ప్రభాత వార్త:**

రాబోయే వేసవి దృష్ట్యా గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ కంటు లాజర్ తెలిపారు.3వ వార్డులో నీటి సరఫరాకు ఆటంకం కలుగుతుండటంతో స్వయంగా పర్యవేక్షించి పైపులైన్లకు మరమ్మతులు చేయించారు.నూతన పైపులైన్ల ఏర్పాటుతో పాటు అవసరమైన చోట కొత్త బోర్లు వేయిస్తున్నామని పేర్కొన్నారు.గ్రామస్తులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గ్రామంలో ఉన్న సమస్యలను ఒక్కొకటిగా పరిష్కరించేందుకు పాలకవర్గంతో కలిసి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గింజుపల్లి జగన్ తదితరులు ఉన్నారు.

## వెంకటాచారి మృతి పట్ల సంతాపం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 29**

లోని బ్రాహ్మణ వెల్లముల గ్రామానికి చెందిన చొల్లేటి వెంకటాచారి అనారోగ్యంతో అకాల మరణం చెందారు. గురువారం ఆయన పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు మాజీ ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళు లర్పించిన వారిలో బి ఆర్ ఎస్ వి నాయకులు చిరుమర్తి ఏడుకొండలు, చిరుమర్తి అంజి,బోల్గొరి శివ,హరికృష్ణ, రవి,చింటూ ఉన్నారు.

## నూతన సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి



**కట్టంగూర్, జనవరి 29, ప్రభాతవార్త,**

నూతనంగా ఎన్నికైన సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాలను అభివృద్ధి పరచాలని మండల తహశీల్దార్ ఏ.పుష్పలత, ఎంపీడీవో పెరుమాళ్ళ జ్ఞాన ప్రకాష్ రావు, కట్టంగూర్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ లు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులతో నూతన సర్పంచుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో సర్పంచులు చొరవ చూపాలని కోరారు. గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి స్వరూప రాణి, సూపరింటెండెంట్ చింత మల్ల చలపతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్, పి ఆర్ ఏఈ జమీల్, ఆయా గ్రామాల సర్పంచులు ముక్కాముల శ్యామల శేఖర్, వల్లపు శ్రీనివాస్ రెడ్డి, ఇప్పలపల్లి అనితా శ్రీనివాస్, ఒట్టే మాధవి సైదిరెడ్డి, బెల్లి సుధాకర్, తేలు సత్తయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కొలిపాక సురేందర్ గౌడ్, గుల్లి నరేష్, తోటకూరి జలజ యాదయ్య, దార సత్తెమ్మ బిక్షం, పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు కె.పెద్దయ్య, మన్నెం వెంకటేష్, వడ్లకొండ అశోక్ గౌడ్, వీపురి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కార్మికులతో వన నర్సరీలో సర్పంచ్ కర్నాటి వెంకన్న



జాజిరెడ్డిగూడెం, జనవరి 29 (ప్రభాతవార్త): జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలోని వన నర్సరీలో గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న ఉపాధి హామీ కార్మికులతో కలిసి మొక్కల పెంపకం పనుల్లో పాల్గొన్నారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంతో పాటు ఉపాధి హామీ కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వన నర్సరీ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లింగంపల్లి రవిదర్, పంచాయతీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు ఆలకుంట్ల నర్సింహ్మా, మాగి మీనాక్షి , తవిటి సైదులు, శారద నాగరాజు, ముదావత్ తనేష్, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు గ్రహీతకు సన్మానం

నూతనకల్.. జనవరి 29 ప్రభాతవార్త. .. మండల కేంద్రంలోని సర్వేర్ గా విధులు నిర్వహిస్తున్న శైలజ ఇటీవల కలెక్టర్ ద్వారా ఉత్తమ అవార్డు పొందడంతో గురువారం మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో మండల నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి సర్పంచులు గుగులో కృష్ణా నాయక్ లింగయ్య రవి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## 14వ వార్డులో నామినేషన్ దాఖలు



## చేసిన రఘునందన్ రెడ్డి

తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త. తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా గురువారంనాడు 14వ వార్డు అభ్యర్థిగా సంకపల్లి రఘునందన్ రెడ్డి నామినేషన్లను దాఖలు చేశారు 14వ వార్డు జనరల్ కు కేటాయించడంతో జనరల్ స్థానంలో 14వ వార్డు బరిలో పోటీలో ఉన్నందున నామినేషన్ల అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాకు టికెట్ ఇచ్చి మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థిగా నన్ను ప్రకటించింది అన్నారు 14 వ వార్డు అభ్యర్థిగా పోటీలో నిలబడే అవకాశం కల్పించిందని 14వ వార్డు సభ్యులు నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే మున్సిపాలిటీ చైర్మన్ అవుతారని మున్సిపాలిటీ తో పాటు 14వ వార్డులో ఎలాంటి సమస్యలు లేకుండా చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా నేను ముందుంటానని ఆయన చెప్పారు ఆయనతోపాటు బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి నా మననును దాఖలు చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ రెండో వార్డ్ కౌన్సిలర్ గా రమేష్.



తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త. తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 2వ వార్డ్ నెంబర్ గా జక్కుల రమేష్

## మోదీ పాలనలో ప్రశ్నిస్తే నేరమా



జిరెడ్డిగూడెం, జనవరి 29 (ప్రభాత వార్త) :కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ప్రశ్నించే యువ గొంతులను అణిచివేసే ప్రమాదకర ధోరణిని అవలంబిస్తోందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. నేటి భారతదేశంలో ప్రశ్నించడం నేరంగా మారుతుండగా, ప్రభుత్వ వైఫల్యాలు మాత్రం రక్షి ంచబడుతున్నాయని ఆమె విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.యువ కార్యకర్త అశ్వమిత్ గౌతమ్‌పై జరుగుతున్న వేధింపులపై స్పందించిన డా. రేఖ, ఆయన ఎవరినీ దూషించలేదని, హింసకు ప్రేరేపించలేదని, కేవలం ఆధారాలతో ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే చేశారని స్పష్టం చేశారు. ధరల పెరుగుదలపై డేటాతో, నిరుద్యోగంపై గణాంకాలతో, కాలుష్యంపై అధికారిక నివేదికలతో, చదువు వాణిజ్యీకరణపై పాలసీ డాక్యుమెంట్లతో, ఆసుపత్రులు–రోడ్ల దుస్థితిపై ప్రభుత్వ బడ్జెట్ గణాంకాలతో ప్రశ్నించినందుకే వ్యవస్థ భయపడి వేధింపులకు దిగిందని ఆమె అన్నారు.ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసిన ఆమె, లగ్గరీ కార్లలో తిరుగుతూ కేంద్ర మంత్రుల చేతుల మీదుగా అవార్డులు పొందుతున్న 10 ఏళ్ల ప్రవచనకారుడు ప్రశంసలు అందుకుంటుంటే, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఓ టీనేజర్‌పై మాత్రం కేసులు, బెదిరింపులు, వేధింపులు జరుగుతున్నాయని విమర్శించారు. ఇది అంధ విధేయతకు బహుమతి, విమర్శనాత్మక ఆలోచనకు శిక్ష అనే ప్రమాదకర మనస్తత్వాన్ని బయటపెడుతోందన్నారు.శాస్త్రం స్థానంలో మూఢనమ్మకాలు, పండితుల స్థానంలో బాబాలు ముందుకు వస్తే పాలన 'నేషన్ బిల్డింగ్' నుంచి 'మాస్ కండిషనింగ్' వైపు జారుతుందని ఆమె హెచ్చరించారు. ప్రజాస్వామ్యం ప్రశ్నలు, చర్చలు, బాధ్యతలపై నిలబడుతుందే తప్ప భయం, బలవంతంపై కాదని స్పష్టం చేశారు.ప్రశ్నించే పిల్లాడు దేశానికి ప్రమాదం కాదని, మౌనంగా ఉండే సమాజమే అసలు ప్రమాదమని పేర్కొన్న డా. రేఖ, బ్రిటిష్ పాలనను తరిమికొట్టింది స్వేచ్ఛ కోసమేనని, నియంతృత్వాన్ని అంగీకరించేందుకు కాదని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించి ప్రజల ప్రశ్నలకు సమాధానం చెబుతారా? లేక ప్రశ్నించిన వారినే జైలుకు పంపుతారా? అని ఆమె సూటిగా ప్రశ్నించారు.

## కష్టపడి చదవండినగదు బహుమతి పొందండి

తుంగతుర్తి. జనవరి 29.(ప్రభాత వార్త) మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోశ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మిషన్ టెన్త్ క్లాస్ కరపత్రాన్ని మండల విద్యాధికారి బోయిని లింగయ్య గురువారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి వారికి చదువుపై మరింత శ్రద్ధ పెరిగేలా ప్రోత్సహించి వారు ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా మార్గనిర్దేశం చేసే గొప్ప కార్యక్రమాన్ని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తలపెట్టిందని అన్నారు.విద్యార్థుల పట్ల శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తలపెట్టిన గొప్ప యజ్ఞం విద్యార్థులు బాగా చదివి రాష్ట్ర, నియోజకవర్గ, మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతిని ప్రోత్సాహకంగా అందివ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని పొందిన వారికి ఐదు



లక్షల రూపాయల నగదు, రెండవ స్థానం పొందిన వారికి 3 లక్షల నగదు, జిల్లా టాపర్ గా నిలిచిన వారికి 2 లక్షల నగదు, నియోజకవర్గస్థాయిలో టాపర్ గా నిలిచిన వారికి ఒక లక్ష బహుమతిని మండల స్థాయిలో టాపర్ గా నిలిచిన వారికి పదివేల నగదు బహుమతిని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తరపున అందివవనున్నారని తెలియజేశారు . మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులందరూ వినియోగించుకోవాలన్నారు

## దేశవ్యాప్తపు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి.

తుంగతుర్తి . జనవరి 29. ప్రభాత వార్తశ్రమ శక్తి నీతి పేరుతో దేశ కార్మిక వర్గ శ్రమశక్తిని కారు చౌకగా పెట్టుబడుదారులకు, కార్పొరేట్లకు మల్టీనేషన్ కంపెనీలు కొల్లగొట్టడానికి మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను రూపొందించారని ఇది కార్మిక వర్గానికి తీవ్ర వ్యతిరేకమైనవని ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన ఐఎఫ్టియు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని అన్నారు. 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా కుదించి కార్మిక హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నారు. బిజెపి ప్రభుత్వానికి కొడులు తప్ప కార్మిక చట్టాలు ఇష్టం ఉండదని అన్నారు. లేబర్ కోడులలో రాసిన ప్రకటిత అంశాలు ఎలా ఉన్నా సారాంశంలో ఒక వర్గానికి మరో వర్గం కట్టుబడి ఉండాలని బిజెపి కోరుకుంటుందని ఇవే అంశాలు దీనిలో పొందుపరిచారని అన్నారు. కోడుల వలన కార్మికుల బతుకులు ఉజ్వలంగా ఉంటున్నాయని, ఆత్మ నిర్భర్ లో భాగంగా కొత్త హక్కులు కల్పిస్తున్నామని చెప్పడం పచ్చి బూటకమని, చట్టాల స్థానంలో కోడులు తేవడం అంటే కార్మికుల చేతులకు సంకెళ్లు వేయడమేనని అన్నారు. కార్మిక సంఘాలు ఏర్పాటు చేసుకోవడం యాజమాన్యాలతో బేర సారాలు చేసుకోవడం, సమ్మె చేసుకునే హక్కు,పని గంటలు పెంచి కార్మిక వర్గం పై భారం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 15000 వేలు వేతనం పొందే కార్మికులు,కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే కార్మికులు కార్మికులుగా గుర్తించబడరని అన్యాయం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీమ్ వర్కర్ల ను ఉద్యోగులుగా ట్రీట్ చేస్తూ కార్మిక చట్టాలు వీరికి వర్తించకుండా దూరం చేయనున్నారని విమర్శించారు. వేతనాల పెంపు యాజమాన్యాల దయాదాక్షణలపై ఆధారపడే విధంగా దీనిలో చేర్చారని దుయ్యబట్టారు. కార్మికులు ఎన్నో ఏళ్ల నుండి పోరాటం చేసి సాధించుకున్న హక్కులను ,చట్టాలను కాలరాస్తున్నారని లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సార్వత్రిక సమ్మెను చేపట్టాలని అన్నారు.

## యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన కలిగి ఉండాలి

తుంగతుర్తి. జనవరి 29. ప్రభాతవాయ్యూరియా



బుకింగ్ యాప్ పై రైతులు, పెస్టిసైడ్ యజమానులు అవగాహన కలిగి ఉండాలని వ్యవసాయ శాఖ సహాయ విస్తరణాధికారులు అన్నారు.గురువారం మండల కేంద్రంలోని పలు ఫెర్టిలైజర్ షాపులు యజమానులతో పాటు రైతులకు యూరియా యాప్ బుకింగ్ విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరియా సరఫరాలో పారదర్శకత సౌలభ్యం కోసం ఈ యాప్ ఉపయోగపడుతుందని అన్నారు.రైతులు తమ ఫోన్ నంబర్ ఉపయోగించి యూరియాను బుకింగ్ చేసుకోవడంతో పాటు స్టాక్ వివరాలను తెలుసుకోవచ్చని అన్నారు. యూరియా బుక్ చేసిన తర్వాత రైతులు 24 గంటల లోపల తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమములో వ్యవసాయం విస్తరణ అధికారులు జోష్న, సంతోష్, సాయి సృజన తోపాటు రైతులు మరియు ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డ్ కౌన్సిలర్ గా కవిత

తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త. తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 6వ వార్డ్ నెంబర్ గా కేసిడి కవిత లక్ష్మారెడ్డి గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు ఆరో వార్డు సభ్యులు నన్ను సభ్యులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు నన్ను గెలిపిస్తే ఆరో వార్డుకు అభివృద్ధికి కృషిచేసి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఆమె చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు కౌన్సిలర్ గా అంబేద్కర్

తిరుమలగిరి జనవరి 29 ప్రభాతవార్త. తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి 15వ వార్డ్ నెంబర్ గా కందుకూరి అంబేద్కర్ గురువారం నాడు నామినేషన్ దాఖలు చేశారు 15వ వార్డు సభ్యులు నన్ను సభ్యులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు నన్ను గెలిపిస్తే 15వ వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు నేను విద్యార్థి దశ నుండే ఎన్ ఎస్ బి ఐ సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తూ ఇదే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎన్నో విధాలుగా కృషి చేశానని విద్యార్థులకు అండగా ఉన్నానని ఆయన తెలిపారు దాంతోపాటు పార్టీ అధిష్టానం మేరకు అన్ని విధాలుగా అవార్డును అభివృద్ధితోపాటు కార్యకర్తకు ఏ ఆపద వచ్చినా ముందుంటానని ఆయన తెలిపారు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీని చూసి నన్ను గెలిపించాలని ఆయన కోరారు.